నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కర్నూలు నంద్యాల
సోమవారం| 10 నవంబరు 2025
పేజీలు 8





# శ్రీగిరి..
# భక్తజనఝరి

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైల క్షేత్రంలో కార్తీక మాసోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. కార్తీక మాసం మూడో ఆదివారాన్ని పురస్కరించుకుని క్షేత్రానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. దీంతో క్షేత్ర పురవీధులన్నీ రద్దీగా కనిపించాయి. భక్తులు వేకువజాము నుంచే పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామిఅమ్మవార్ల దర్శనానికి క్యూలైన్లలో బారులు దీరారు. భక్తుల రద్దీ దృష్ట్యా భక్తులకు శని, ఆది,సోమ రోజుల్లో స్వామివారి అలంకరణ దర్శనం మాత్రమే కల్పిస్తున్నారు. ఉదయం నుంచే భక్తులు ఆలయ ఉత్తర మాఢ వీధి ప్రాంగణం వద్ద,దేవాలయం ఎదురుగా ఉన్న గంగాధర మండపం వద్ద విశేష పూజలు నిర్వహించుకుని దీపారాధనలను జరిపారు. సాయంత్రం ఆలయ ధ్వజస్తంభం వద్ద

మిగతా 2లో


స్వామి అమ్మవార్ల దర్శనం కోసం వేచిఉన్న భక్తులు

- భక్తుల రద్దీతో కిక్కిరిసిన శ్రీశైల క్షేత్రం
- మల్లన్న సన్నిధిలో వైభవంగా సాగుతున్న కార్తీక మాసోత్సవాలు
- భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయ పూజా వేళల్లో మార్పు
- క్యూలైన్లలో వేచి ఉండే భక్తులకు వేడి పాలు వితరణ
- దేవస్థాన సిబ్బందికి ప్రత్యేక విధులు
- నేడు లక్షదీపోత్సవం-పుష్కరిణి హారతి




శ్రీశైలంలో స్నానాల ఘాట్ వద్ద భక్తులతో కిటకిటలాడుతున్న దృశ్యం


పుణ్యస్నానాలు ఆచరిస్తున్న భక్తులు



## తెలుగు తమ్ముళ్లోను
# రఫ్ఫా..రఫ్ఫే

- మంత్రాలయం నియోజకవర్గంలో మాటల యుద్ధం
- సొంత పార్టీలోనే కుంపటి
- ఇన్‌ఛార్జీ పై పుకార్లు..షికార్లు..?
- రాఘవేంద్రారెడ్డా..?తిక్కారెడ్డా..?
- నాయకులు ,నాయకుల మధ్య దూరం
- రెండు వర్గాల మధ్య కొనసాగుతున్న వార్..

2లో

# ఆరోగ్య కేంద్రానికి అనారోగ్యం..!!

- ఆరోగ్య కేంద్రం పై పిచ్చి మొక్కలు, చెత్త చెదారం
- కొద్ది పాటి వర్షానికి కారుతున్న భవనం
- శిథిలావస్థకు చేరుకున్న ఆరోగ్య కేంద్రం..?
- ఆరోగ్య కేంద్రంలోనే భవిత సెంటర్ (ఐఆర్టీస్కూల్)
- పట్టించుకోని మండల వైద్య అధికారి,పంచాయతీ కార్యదర్శి


ఆరోగ్య కేంద్రం భవన దృశ్యం

2లో

# నమ్మించి..చివరికి ఐపి పెట్టి..!


పోలీస్‌స్టేషన్ వద్ద ఆందోళనలో కూర్చున్న చిట్టి వ్యాపార బాధితులు

8లో


కర్నూలు కలెక్టర్ ఏ.సిరి

## ఈ నెల 11వ తేదీన జిల్లాలో
# పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు

- వర్చువల్ గా హాజరు కానున్న ముఖ్యమంత్రి
- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

**కర్నూలు, మేజర్ న్యూస్ :** ఈ నెల 11వ తేదీన జిల్లాలోపలు ప్రాజెక్టులకురాష్ట్ర ముఖ్యమంత్రి వర్చువల్‌గా శంకుస్థాపనలు చేయనున్నారని, తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. ఆదివారం ఈ అంశంపై జాయింట్ కలెక్టర్, ఆర్డీవోలు,ఏపీఐఐసీ జోనల్ మేనేజర్, పరిశ్రమల శాఖ అధికారి, ఎయిర్ పోర్ట్ డైరెక్టర్, టూరిజం అధికారి తదితరులతో జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 11వ తేదీన

మిగతా 2లో

# శ్రీగిరి..భక్తజనఝరి

(మొదటి పేజి తరువాయి)

శాస్త్రోక్తంగా ఆకాశ దీపం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఆకాశదీప ప్రజ్వలనకు ముందుగా ఆర్చకులు సంకల్పాన్ని పఠించారు. అనంతరం గణపతి పూజ నిర్వహించి,దీప ప్రజ్వలన,దీపారాధనలను జరిపారు.

**దర్శనం ఏర్పాట్లు :** వేకువజామున 3గంటల కుఆలయద్వారాలుతెరచి,ప్రాతకాల పూజల అనంతరం వేకువజామున 4.30గంటల నుంచి సాయంకాలం 4గంటల వరకు దర్శనాలు కల్పించబడుతున్నాయి. అదే విధంగా తిరిగి సాయంత్రం 5.30గంటల నుంచి రాత్రి 11గంటల వరకు దర్శనాలు కొనసాగాయి. భక్తులందరికీ సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు వీలుగా కార్తీకమాసంలో శ్రీస్వామివారిగర్భాలయ ఆర్జిత అభిషేకాలు, సామూహిక ఆర్జిత అభిషేకాలు నిలుపుదల చేసి అందరికీ శ్రీస్వామి అమ్మవార్ల దర్శన భాగ్యం కలిగేలా ఈవో శ్రీనివాసరావు ప్రత్యేక చర్యలు చేపట్టారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆయా సదుపాయాలను కల్పించేందుకై దేవస్థానం శాఖాధిపతులకు, పర్యవేక్షకులకు,ఇతర సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయించగా కార్యాలయం సిబ్బంది అంతా కూడా ప్రత్యేక విధులను నిర్వర్తిస్తున్నారు.

**క్యూలైన్లలో అల్పాహారం :** కార్తీక మాసమంతా క్యూకాంప్లెక్స్లో వేచివుండే భక్తులకు నిరంతరం వేడి పాలు పంపిణీ చేశారు. అలాగే భక్తులకు అన్నదాన భవనములో ఉదయం 10.30 నుండి అన్నప్రసాదాల వితరణ చేయబడుతున్నాయి. కార్తీక మాసంలో వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అవసరమైన సంఖ్యలో లడ్డు ప్రసాదాలను అందుబాటులో ఉంచారు.

**ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు :** కార్తీక మాసం సందర్భంగా శ్రీశైలం క్షేత్రంలో నిర్వహిస్తున్న వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరిస్తున్నాయి. ఆలయ దక్షిణ మాడవీధుల్లోని నిత్య కళారాధన వేదికపై వివిధ ప్రాంతాలకు చెందిన కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

**నేడు లక్ష దీపోత్సవం, పుష్కరిణికి దశవిధ హారతులు :** కార్తీక మాసం మూడో సోమవారం పురస్కరించుకొని సాయంత్రం



ఆలయ పుష్కరిణి వద్ద లక్ష దీపోత్సవం, పుష్కరిణి హారతి నిర్వహించనుంది. స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులకు విశేషంగా పూజాధికాలు జరిపి అనంతరం పుష్కరిణికి దశవిధ హారతులు సమర్పించనున్నారు. లక్ష దీపోత్సవం కార్యక్రమం సందర్భంగా పుష్కరిణి ప్రాంగణమంతా దీపాలను ఏర్పాటు చేయనున్నారు.

# తెలుగు తమ్ముళ్లోను రఫ్ఫా..రఫ్ఫే

**కోసిగి మేజర్ న్యూస్:** పుష్ప-2 సినిమాలో రఫ్ఫా..రఫ్ఫా అనే డైలాగు ఎంతో ఫేమస్ అయ్యింది. అలాగే ఆ డైలాగ్‌ను మాజీ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి వాడుకోవడంతో ఆ డైలాగ్‌కు మరింత ఊపు వచ్చింది. దీనితో వైకాపా పార్టీ కార్యకర్త, నాయకుడు మొదలై రఫ్ఫా.. రఫ్ఫా అనే డైలాగ్‌ను ప్రతి మీటింగ్‌లో చెప్పుకుంటున్నారు. అయితే మంత్రాలయం నియోజకవర్గంలో మాత్రం సీన్ రివర్స్‌గేర్ మాదిరిగా తెలుగు తమ్ముళ్ళలోను రఫ్ఫా.. రఫ్ఫా.. అనే మస్పర్ధలతో మాటలయుద్ధంలో మునిగి తేలుతున్నారు. కూటమి ప్రభుత్వం పరిపాలనలోకి వచ్చినప్పటి నుండి తిక్కారెడ్డి వర్గం, రాఘవేంద్రరెడ్డి వర్గం అంటూ.. రెండు వర్గాలగా నియోజకవర్గంలో వర్గ విభేదాలు కొనసాగుతూనే ఉన్నాయి. కూటమి ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలకు దగ్గరగా వస్తున్నా.. ఇప్పటికీ మంత్రాలయ నియోజకవర్గం ఇన్‌చార్జి మార్పులు జరుగుతున్నాయని షికార్లు..పుకార్లుతోనే కొనసాగుతున్నాయి. నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి ఓడిపోవడంతో తిక్కారెడ్డి వర్గం ఎలాగైనా ఇన్‌చార్జిని దక్కించుకోవాలని ఎత్తుకుపైఎత్తులు రాజకీయ చదరంగం ఆడుతూనే ఉన్నారు. దానికి దీటుగా రాఘవేంద్రరెడ్డి కూడా రాజకీయ చదరంగం ఆడుతూ ఇన్‌చార్జిగా కొనసాగుతున్నారు. అయితే ఇటీవల ప్రధానమంత్రి నరేంద్రమోడి జిల్లా పర్యటన తోపాటు తెలుగుదేశంపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మంత్రాలయంకు రావడంతో రాజకీయవేడి మళ్ళీ మొదలైంది. మళ్ళీ ఇన్‌చార్జి మార్పుపై షికార్లు-పుకార్లతో అప్పుడొస్తుంది.. ఇప్పుడొస్తుంది.. అంటూ తిక్కారెడ్డి వర్గీయులు సోషల్ మీడియాలోను, కార్యకర్తలోను కూడా జోరుగా చర్చించుకుంటున్నారు. దీనికితోడు రాఘవేంద్రరెడ్డి వర్గానికి చెందిన నాడుగేని



తిక్కారెడ్డి సమక్షంలో చేరిన రాఘవేంద్రరెడ్డి వర్గీయుడు నాడుగేని తాయన్న(ఫైల్‌ఫోటో)

తాయన్న తిక్కారెడ్డి వర్గంలోకి చేరడంతో తెలుగుతమ్ముళ్ళలోను ఆందోళన మొదలైంది. అలాగే తుంబిగనూరు గ్రామానికి చెందిన సుబ్రహ్మణ్యంరాజు, మాజీజడ్పిటిసి తోవి రామకృష్ణ అనే నాయకులు కూడా సోషల్ మీడియాలోను, పత్రిక ప్రకటన కూడా రాఘవేంద్రరెడ్డి నాయకత్వంపై అసంతృప్తిని వ్యక్తంచేస్తున్నారు. దీనితో మంత్రాలయం నియోజకవర్గంలో తెలుగుతమ్ముళ్ళు తిక్కారెడ్డి వైపు ఉండాలా.. లేక రాఘవేంద్రరెడ్డివైపు ఉండాలా...? అనే దానితో కొట్టుమిట్టాడుతున్నారు. రాఘవేంద్రరెడ్డి వర్గం, అసంతృప్తి నాయకుల మధ్య మాటల యుద్ధం కొనసాగుతూనే ఉంది. ముఖ్యంగా కోసిగి మండలంలో నాయకులు-నాయకుల మధ్యే ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ దూర దూరంగా ఉండడంతో కార్యకర్తలు, నాయకులు పూర్తిగా అంసతృప్తిలో ఉన్నట్లు సమాచారం. ఏదిఎమైనప్పటికి ఇన్‌చార్జి మార్పు షికార్లు-పుకారులకు అధిష్టానం ఫుల్‌స్టాప్ పెడుతుందా.. చర్యలు తీసుకుంటుందా.. అని వేచి చూడాల్సిన పరిస్థితిలో తెలుగు తమ్ముళ్ళు ఉన్నారు.

# స్వర్ణ రథంపై శ్రీశైల మల్లన

**-ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకొని ఆది దంపతులకు ప్రత్యేక పూజలు**
**-స్వర్ణరథోత్సవం ముందు ఆకట్టుకున్న కళా బృందాల కోలాటం**



**శ్రీశైలం,మేజర్ న్యూస్:** ఆరుద్రా నక్షత్రాన్ని పురస్కరించుకుని శ్రీశైల శ్రీభ్రమరాంబ మల్లికా ర్జున స్వామి అమ్మవార్లు స్వర్ణ రథంపై పూజలు అందుకున్నారు. ఆరుద్రోత్సవంలో భాగంగా ఆదివారం వేకువజామున శ్రీస్వామివారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అన్నాభిషేకం,విశేష పూజలను శాస్త్రోక్తంగా జరిపించారు. ఈ స్వర్ణ రథోత్సవంలో ముందుగా అర్చక స్వాములు లోక కల్యాణాని కాంక్షిస్తూ సంకల్పాన్ని పఠించారు. తరువాత రథారూఢులైన శ్రీస్వామి, అమ్మవార్లకు విశేష పూజలు జరిపించి అనంతరం ఉదయం 7.30గంటలకు స్వర్ణ రథోత్సవాన్ని ప్రారంభించారు. సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా రథోత్సవంలో పలు కళా బృందాల కోలాటం,డోలు వాయిద్యం మొదలైన ప్రదర్శనలు భక్తులను అలరించాయి. స్వర్ణ రథోత్సవంలోదేవస్థానం చైర్మన్ పోతుగుంట రమేష్‌నాయుడు,దేవస్థానంకార్యనిర్వహణాధికారి ఎం.శ్రీనివాసరావు,అర్చక స్వాములు,వేదపండితులు,పలు విభాగాల అధికారులు, పర్యవేక్షకులు,తదితర సిబ్బంది, శివసేవకులు పాల్గొన్నారు.



## ఈ నెల 11వ తేదీన జిల్లాలో పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు

(మొదటి పేజి తరువాయి)

రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లాలో ఏపిఐఐసి, ఎయిర్ పోర్ట్, టూరిజం కు సంబంధించిన ప్రాజెక్టులకు శంకుస్థాపన లు చేయనున్నారన్నారు. ఆయా ప్రాంతాల్లో శంకుస్థాపనలకు సంబంధించి ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ టూరిజం, ఏపిఐఐసి, ఎయిర్పోర్ట్ అధికారులను ఆదేశించారు. ఈ ప్రాజెక్టుల్లో ఒక చోట ముఖ్యమంత్రి నేరుగా సంబంధిత లబ్ధిదారులు, స్టేక్ హోల్డర్స్‌తో మాట్లాడనున్నారని, అందుకు సంబంధించి ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం అందరినీ ఆహ్వానించే విధంగా చర్యలు తీసుకోవాలని, అలాగే ఈ కార్యక్రమాలు సజావుగా జరిగే విధంగా సమన్వయం చేసుకోవాలని కర్నూలు, పత్తికొండ, ఆదోని ఆర్డిఓ లను ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో మంత్రులు పాల్గొంటారని కలెక్టర్ తెలిపారు. ప్రతి చోట లబ్ధిదారులు, సంబంధితులు పాల్గొనేలా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. శిలా ఫలకాలు, ఇంటర్నెట్ కనెక్షన్, ఎల్ ఈడి స్క్రీన్స్, లైవ్ స్ట్రీమింగ్, ముఖ్యమంత్రి లబ్ధిదారులతో మాట్లాడేందుకు వీలుగా ఏర్పాట్లు చేయాలని కర్నూలు, పత్తికొండ, ఆదోని ఆర్డీవోలు, టూరిజం, ఏపిఐఐసి, ఎయిర్పోర్ట్ , సమాచార శాఖ ఉపసంచాలకులు, జిల్లా ఇన్ఫర్మాటిక్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# ఆరోగ్య కేంద్రానికి ఆనారోగ్యం..!!

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల కేంద్రంలోని మెయిన్ మండల ప్రాథమిక పాఠశాల ఆవరణలో నెలకొల్పిన పంచాయతీ కార్యాలయాన్ని ప్రస్తుతం ఆయిష్మాన్ ఆరోగ్యకేంద్రంగా అధికారులు ఏర్పాటు చేశారు. అయితే ఈ ఆరోగ్యం కేంద్రానికి ఆనారోగ్యం వచ్చిందని పలువురు విమర్శిస్తున్నారు. ఆయిష్మాన్ ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది,రోగులకు కావల్సిన మందులు ఉన్నాయి. రోగులు కూడా కేంద్రం వద్దకు వచ్చి వైద్యం చేయించుకుంటున్నారు. అయితే ఈ భవనం పైన దట్టమైన పిచ్చి మొక్కలతో పాటు పెద్ద పెద్ద చెట్లు యొక్క కొమ్మలు వాలి చెట్లు కున్న ఆకులు అలము చెత్త చెదారంతో నిండిపోయింది. దీంతో రోగులకు వైద్యం అందించాల్సిన ఆరోగ్య కేంద్రానికి అనారోగ్యం పాలైనట్లు అయ్యింది. ఇటివల కురిసిన భారీవర్షాలకు భవనం పూర్తిగా కారి భవనంలో ఉన్న మందులు తడిసి ముద్దయినట్లు సమాచారం. వర్షపు నీటితో భవనం కారుతుండడంతో ఎప్పుడు భవనం కూలిపోతుందో,ఏం జరుగుతుందోనని రోగులు భయాందోళనకు గురౌతున్నట్లు పలువురు రోగులు,గ్రామస్తులు తెల్పుతున్నారు. ఆరోగ్య కేంద్రంలో ఇలాంటి పరిస్థితి నెలకొన్న అటు పంచాయతీ కార్యదర్శి కానీ ఇటు వైద్య సిబ్బంది కాని కనీసం భవనంపై ఉన్న చెత్తను కూడా తొలగించకపోవుడం , భవనాన్ని గురించి పట్టించుకోకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం చూపుతున్నట్లు కనిపిస్తోందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని ప్రభుత్వం లక్షాలాది రూపాయలు వెచ్చించి భవనం నిర్మాణం చేపడితే అధికారులు ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్యం భవనాలు కూలిపోయే ప్రమాదం ఉందని స్థానికలు చెప్పుతున్నారు. అలాగే ఈభవనంలోనే భవిత సెంటర్‌వల్ల పిల్లలకు ఎప్పుడు ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొందని ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన గ్రామ పంచాయతీ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి,వైద్యాధికారులు స్పందించి భవనం పై పేరుకొని పోయిన చెత్తను స్వచ్ఛతాహి కార్యక్రమం కింద తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని,భవనాన్ని కూలిపోయే స్థితి నుండి మెరుగైన స్థితికి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ..? గ్రామస్తులు, రోగులు,ప్రజలు కోరుతున్నారు.



ఆరోగ్య కేంద్రం పై మొలిసిన మొక్కలు

## నేడు మండలంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహణ

**-ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి -మండల తహశీల్దార్.వెంకటలక్ష్మి**

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి.బెళగల్ మండల ప్రజలు పిజిఆర్ఎస్ ను సద్వినియోగం చేసుకువాలని తహశీల్దార్ వెంకటలక్ష్మి సూచించారు. మండలంలో ప్రజాసమస్యల పరిష్కరం కోసం ప్రతి సోమవారం ప్రభుత్వ కార్యాలయలు తహశీల్దార్ కార్యాలయం, ఎంపీడీఓ కార్యాలయల యందు మండల అధికారులు ప్రజాసమస్యల పరిష్కర వేదిక నిర్వహించను న్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజనుండి దరఖాస్తులను స్వీకరించి పరిష్కారం చూపెదరు. కావున ఈ కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల తహశీల్దార్ వెంకటలక్ష్మి సూచించారు.

## నూతన ఎస్సైను కలిసిన జనసేన నాయకులు

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి బెళగల్ మండలం పోలీస్ స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై వేణుగోపాలరాజును ఆదివారం మండలజనసేన నాయకులు. ఈ సందర్భంగా కోడుమూరు నియోజకవర్గం నాయకులు సంధ్యా విక్రమ్ కుమార్ ఆదేశాల మేరకు మండల జనసేన నాయకులు ఎస్సై వేణుగోపాలరాజు ను శాలువా కప్పి,పూలమా లతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల జన సేన పార్టి నాయకులు ఫారుక్,పోల కల్ యువరాజ్,గొలల్లదొడ్డి చాద్ బాషా,పవన్ కుమార్,తిమ్మాం దొడ్డి ఇమ్మనూయేలు, శాంతి రాజు,గిరి,గుండన్న,రమేష్,నవీన్ మాణిక్యం,బాలు,కిశోర్,సూరి తదితరులు పాల్గొన్నారు.

## రజక సేవా సమితి ఆధ్వర్యంలో కార్తీక వనభోజనాలు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని కుందూ నది సమీపంలో వెలిసిన గంగమ్మ తల్లి దేవస్థానంలో ఆదివారం రజక సేవా సమితి ఆధ్వర్యంలో కార్తీక వనభోజనాలు ఘనంగా జరిగాయి. ఉదయం గంగమ్మకు అభిషేకాలు, ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంఘం నాయకులు సురేష్ మాట్లాడుతూ రజకులు అందరు సమస్యల పరిష్కార పోరాటానికి ఏకమవ్వాలని అన్నారు. అందరు ఐక్యమత్యంగా ఉంటూ ముందుకు సాగుతూ హక్కులు సాధించాలని పిలుపునిచ్చారు. వనభోజనాలకు కుటుంబ సమేతంగా రావడం సంతోషంగా రావడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు నాగభూషణం, లింగమూర్తి, నాగరాజు, రామకృష్ణ, కుసుమాంబ, తదితరులు పాల్గొన్నారు.

# సాహిత్య సుగంధాలతో పరిమళించిన కవిసమ్మేళనం

**-ఘనంగా జాతీయ కవిసమ్మేళనం -తెలుగు కవుల సాహిత్య సవ్వడి**

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ,ఉషోదయ ఫౌండేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం నంద్యాలలోని శ్రీశైల హైస్కూల్ సెమినార్ హాల్‌లో జాతీయ కవి సమ్మేళనాన్ని నిర్వహించడంజరిగింది. ఉషోదయఫౌండేషన్ జాతీయ అధ్యక్షురాలు ధనాశిఉషారాణి, మేనేజింగ్ డైరెక్టర్ డా.యు.వి రత్నం నేతృత్వంలో కవిసమ్మేళనాన్ని ఏర్పాటుచేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సూరన సారస్వత సంఘం అధ్యక్షులు డా. గెలివి సహదేవుడు, రచయిత డా. కిషోర్ కుమార్ , బేతంచర్ల మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ మరియాదాసు, ప్రముఖకవి నీలకంఠమాచారి, అన్నెం శ్రీనివాసరెడ్డి, మురళీ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా.గెలివి సహదేవుడు మాట్లాడుతూ కవిత్వమనేది కవి గుండెల్లో నుంచి ఉప్పొంగి అక్షరరూపం దాల్చి సమాజానికి ఒక ఆయుధంలా ఉపయోగపడుతుందన్నారు. డా. మరియదాసు మాట్లాడుతూ కవిత్వం ద్వారా సమాజంలో చైతన్యాన్ని తీసుకురావచ్చని కవులను సాహిత్యాన్ని కవిత్వాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. ఉషారాణి మాట్లాడుతూ "పసిడి నవ్వులు వెన్నెల దివ్వెలు" అనే అంశంపై అనేకమంది కవులు వివిధ జిల్లాల నుంచి పాల్గొని తమ తమ కవితలను చదివి



వినిపించడం జరిగిందన్నారు. కవితా సమ్మేళనంలో ప్రముఖ కవులు తమ సాహిత్య సృజనలతో శ్రోతలను మంత్రముగ్ధులను చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సంస్థ నిర్వాహకులు కవుల సాహిత్య సేవకు గుర్తింపుగా జానపద మంజరి సేవా పురస్కారాలు, బాల చైతన్య సేవా పురస్కారాలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కవిసమ్మేళనంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాలనుంచే కాకుండా పొరుగు రాష్ట్రాలకు చెందిన కవులు, రచయితలు,ఉపాధ్యాయులు,కళాకారులు, బాల సాహితీవేత్తలు 100 మందికిపైగా పాల్గొనడం విశేషం. కార్యక్రమంలోడా.నీలం వెంకటేశ్వర్లు, నరేంద్ర, మహమ్మద్ రఫి, శేషఫణి, మాబుబాష, కేశవమూర్తి పాల్గొన్నారు.

# మనదేశంలో తయారయ్యే వస్తువుల్ని కొనుగోలు చేద్దాం

**ఆళ్లగడ్డ, మేజర్‌న్యూస్:**మనదేశంలో తయారయ్యే వస్తువుల్ని కొనుగోలు చేసి మన దేశ ఆర్థిక పరిస్థితులను మెరుగుపరిచేందుకు భాగస్వామ్యం అవుదామని బిజెపి మండల అధ్యక్షులు ఎం శ్రీకాంత్ అన్నారు. ఆళ్లగడ్డ పట్టణంలో ఆదివారం స్వదేశీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రతి ఇంట స్వదేశీ ఇంటింటా స్వదేశీ అనే కరపత్రాలు, స్టిక్కర్లు ప్రజలకు,వ్యాపారస్తులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన



కరపత్రాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

మాట్లాడుతూ మనమందరం మనదేశంలో తయారయ్యే వస్తువులను కొనుగోలు దేశ ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడానికి భాగస్వామ్యం అవుదామన్నారు. స్వదేశీ విధానంలో ముందుకు సాగితే దేశంలో నూతన పరిశ్రమలు, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు లక్ష్మీబాల ఓబులేసు,బిజెపి మండల ఉపాధ్యక్షురాలు మరియమ్మ, స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ లింగన్న, ఉయ్యాలవాడ మండల అధ్యక్షులు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# కాచింతలలో బలిజ కులస్తుల వనభోజన కార్యక్రమం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణ శివార్లలో ఉన్న కాచింతల శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి సన్నిధానం లో కార్తీక మాసం సందర్భంగా బాలిజ కులస్తుల కార్తీక వన భోజన మహోత్సవం ఆదివారం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పలువురు బలిజ సంఘం నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా బజర సంఘం నాయకులు అభిమన్యుడు మాట్లాడుతూ సమాజంలో అన్ని రంగాలలో బలిజలు వెనుకంజలోనే ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో బలిజల జనాభా ఎక్కువగా ఉన్నప్పటికీ ఒక్క బలిజ కులస్తులు కూడా ఎమ్మెల్యే కాలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బలిజలకు పెద్దపీట వేయాలని అభిమన్యుడు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ బలిజ సంఘం గౌరవ సలహాధ్యక్షుడు



బలిజ కులస్తులు ఆత్మీయంగా కలసిన దృశ్యం

ఎం వి ప్రసాద్, ఆళ్లగడ్డ నియోజవర్గం బలిజ సంఘం అధ్యక్షుడు నల్లగట్ల బాలుడు, మైలేరి మల్లయ్య, సంఘ నాయకులు రాందాస్ నియోజవర్గ ఆరు మండలాల సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతల పరిరక్షణ..నేరాల నియంత్రణ కోసమే కార్డెన్ సెర్చ్

**– పోలీసు సహాయం కోసం టోల్‌ఫ్రీ నంబర్ 112**

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** ఆత్మకూరు పోలీసు డివిజన్ పరిధిలో శాంతి భద్రతలను పరిరక్షించి, నేరాలను నియంత్రించేందుకే కార్డెన్ సర్చ్ నిర్వహించడం జరుగుతుందని సిఐ రాము తెలిపారు. ఆదివారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పట్టణంలోని ఎస్పిజి, ఎబిఎం పాలెంలో సిఐ రాము సిబ్బందితో కలిసి కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ రౌడి షీటర్లు, నేరచరిత్ర కలిగినవారి,



కార్డెన్ సెర్చ్‌లో భాగంగా తనిఖీలు చేస్తున్న సిఐ రాము

అనుమానితుల ఇళ్ళలో తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు, సిసి కెమెరాల ప్రాధాన్యతపై ప్రజలకు వివరించామన్నారు. ప్రస్తుత సమాజంలో జరిగే నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. ఎవరైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు సమాచారం తెలిసినా, ఏదైనా సమస్యలు ఉంటే తక్షణ పోలీసు సహాయం కోసం టోల్‌ఫ్రి నంబర్ 112కు కాల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు , పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# బొలేరో, బైకు ఢీ..వ్యక్తి మృతి

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది మండల పరిధిలోని వ్యవసాయ కళాశాల సమీపంలో ఉన్న కాశిరెడ్డినాయన ఆశ్రమం వద్ద మోటర్ సైకిల్, బొలెరో ఢీకొన్న ప్రమాదంలో వ్యక్తి మృతి చెందినట్లు మహానంది ఎస్సై రామ్మోహన్ రెడ్డి తెలిపారు. ఆదివారం గాజులపల్లె రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న నవగ్రహ దేవాలయములలో పని చేస్తున్న జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన పవన్ అనే వ్యక్తి పాల కోసం వస్తుండగా బొలెరో వాహనం ఢీకొనిందని అన్నారు. తీవ్రంగా గాయపడిన పవన్‌ను చికిత్స నిమిత్తం నంద్యాల ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందినట్లు తెలిపారు. ఈ ప్రమాదానికి రోడ్డుపై రైతులు ఆరబోసిన మొక్కజొన్న పంట ప్రధాన కారణంగా కనిపిస్తుంది. సగం రోడ్డును రైతులు బ్లాక్ చేయడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తుంది. పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# రౌడీ షీటర్లు ,మట్కా బీటర్లకు సిఐ కౌన్సిలింగ్

**వెల్దుర్తి మేజర్ న్యూస్:** స్థానిక వెల్దుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు మట్కా బీటర్లకు పోలీస్ స్టేషన్‌లో ఆదివారం కౌన్సిలింగ్ ఇచ్చిన సర్కిల్ ఇన్స్పెక్టర్ యుగంధర్ ,ఎస్సై ఎం. నరేష్, ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ యుగంధర్ మాట్లాడుతూ మళ్ళీ కొత్త కేసులు నమోదు అయితే పిడి యాక్ట్ క్రింద



కేసులు నమోదు చేసి జిల్లా బహిష్కరణ చేస్తామని తీవ్రంగా హెచ్చరించారు కౌన్సిలింగ్ సమయంలో మాకు ఎవరైనా ఫోన్లు చేసిన, ప్రెజర్ చేసిన ఎవరికి తలవంచబోమన్నారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయితీలలో ఉన్న ప్రజలు పేకాట, నాటు సారా, బెల్ట్ షాపులు,అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడవద్దని హెచ్చరించారు. ప్రశాంతంగా ఉన్న గ్రామాలలో గొడవలకు వెళ్లరాదని తెలిపారు.

# రోడ్డు ప్రక్కన ఏర్పడ్డ గుంతలు పూడ్చివేత

**- రోడ్డు ప్రక్కల గుంతలను గ్రావెల్ మట్టితో పూడ్చిన టిడిపి నాయకులు**



**వెల్దుర్తి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన వెల్దుర్తి పోలీస్ స్టేషన్ నుండి డోన్ రైల్వే గేటు వరకు అధిక వర్షాలకు బీటీ రోడ్డుకు ఇరువైపులా పెద్ద పెద్ద గుంతలు మయంగా ఏర్పడడంతో మానవత దృక్పథంతో స్పందించిన టిడిపి నాయకులు సహకార సంఘం సొసైటీ అధ్యక్షుడు రమాకాంత్ రెడ్డి, టి. బలరాం గౌడ్‌ల సొంత నిధులతో టిడిపి నాయకులతో కలిసి ట్రాక్టర్ల ద్వారా ఎర్ర మట్టిని తోలించి గుంతలు అధికంగా ఉన్నచోట మట్టిని వేసి పూడ్చి వేశారు. వీరికి పట్టణ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# వాల్మీకుల వనభోజనాలకు విరాళం..

**డోన్ రూరల్ మేజర్ న్యూస్ :** ఈ నెల 16 న నిర్వహిస్తున్న వాల్మీకుల కార్తీకమాస వనభోజనాలకు ప్రముఖ సర్జన్ డాక్టర్ మాధవకృష్ణ,ప్రముఖ గైనకాలజిస్ట్ రమ్య శిల్ప దంపతులు ఇరవై వేల రూపాయల విరాళం అందచేసినట్లు వాల్మీకి సంఘం నాయకులు ఉంగరానిగుండ్ల చిన్న మద్ది ,బోయ ఈశ్వర్ నాయుడు, బొంతిరాళ్ల తిరుపాల్ నాయుడు ,ఆర్మీ రామయ్య, చిన్నమల్కాపురం కాటా రామకృష్ణలు



తెలిపారు. ఆమెరకు ఆదివారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల 16వ తేదీ ఆదివారం డోన్ పట్టణ సమీపంలోని దొర పల్లె జగనన్న కాలనీ లక్ష్మీనరసింహస్వామి గుడి దగ్గర వాల్మీకుల కార్తీక మాసం భోజనాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉదయం 9 గంటలకు గోమాత ఉసిరి చెట్టు పూజలు నిర్వహించి అనంతరం సమావేశం,సన్మాన కార్యక్రమం, విందు భోజనం ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు కావున డోన్ నియోజకవర్గంతో పాటు పరిసర మండలాల వాల్మీకులందరూ కుటుంబ సమేతంగా హాజరై వనభోజనం మహోత్సవాలను జయప్రదం చేయవలసిందిగా కోరారు ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ యాగంటి, హెచ్ .కె నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపి నాగరాజుతో సమావేశమైన విద్యుత్ శాఖ ఎస్ఈ



ఎంపితో మాట్లాడుతున్న విద్యుత్ శాఖ ఎస్ఈ

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలను అందించాలని ఎంపి బస్తిపాటి నాగరాజు కోరారు. నగరంలోని ఎంపి కార్యాలయంలో ఎంపి నాగరాజుతో విద్యుత్ శాఖ ఎస్ఈ ప్రదీప్ కుమార్ ఆదివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఈ విద్యుత్ శాఖలోని పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ పాల్గొన్నారు.

# ఓమ్ని ఆసుప్రతి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** ఓమ్ని ఆసుపత్రి వారి ఆద్వర్యంలో ఆదివారం నగరంలోని ఔట్ డోర్ స్టేడియంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఓమ్ని ఆసుపత్రి వైద్య బృందం వారు స్టేడియం బయట వాకర్స్, ప్రజలకు ఉచిత బిపి, షుగర్, థైరాయిడ్ తదితర ఆరోగ్య పరీక్షలు చేశారు. వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉన్న వారిని ఆసుపత్రిలో వైద్యులను సంప్రదించాలని సూచించారు.



సూర్య

సోమవారం | 10 నవంబరు 2025

## అహోబిలేశున్ని దర్శించుకున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆశీర్వదిస్తున్న ప్రధాన అర్చకులు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఎగువ, దిగువ అహోబిలం క్షేత్రాలను ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆదివారం దర్శించుకుని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారికి, శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం ప్రధాన అర్చకులు కీడాంబి వేణుగోపాల్ స్వామి, వేద పండితుల బృందం ఆమెకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం శ్రీ ప్రహ్లాద వరదస్వామి వారికి అష్టోత్తర శతనామార్చన, శ్రీ అమృతవల్లి అమ్మవారికి కుంకుమార్చన పూజలను నిర్వహించారు. అనంతరం రంగనాయక మంటపంలో అర్చకులు ఆమెకు వేద ఆశీర్వచనం పలికి శ్రీ స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆమె వెంట గ్రామ టిడిపి నాయకులు గూడూరు సంజీవరాయుడు, గంగాధర్, అంజి తదితరులు ఉన్నారు.

## దేవరగట్టులో కార్తీకమాసం విశేష పూజలు





విశేష ఆలంకరణలో మల్లేశ్వరస్వామి, మాళమ్మ దేవి

**హొళగుంద,మేజర్‌న్యూస్‌:** హొళగుంద మండలం దేవరగట్టులో కార్తీకమాసం మూడవ ఆదివారం సందర్భంగా మాళమల్లేశ్వరస్వామి వార్లకు భక్తులు విశేషంగా పూజలు చేశారు. ఉదయాన్నే ఆలయ అర్చకులు స్వామి వారికి రుద్రాభిషేకం,బిల్వార్చాన,పుష్పార్చాన, మహామంగళారతి పూజలు చేశారు. మాళమ్మ దేవికి కుంకుమ,బండారు అర్చన చేసి స్వామి,అమ్మవారిని విశేషంగా ఆలంకరించారు. భక్తులు మండలంనుండి కాకుండా కర్ణాటక ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో వచ్చి స్వామి వారికి ప్రత్యేకంగా పూజలు చేయించి మొక్కుబడులు తీర్చుకున్నారు. దేవాలయంలో దీపాలను వెలగించారు. భక్తులతో దేవాలయం కిక్కరించింది. అర్చకులు భక్తులకు తీర్థప్రసాదం అందించారు. ఆలయ కమిటి వారు భక్తులకు అన్నప్రసాదం ఏర్పాటు చేశారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నదే లక్ష్యం

**-పత్తికొండ ఎమ్మెల్యే కే ఈ శ్యాం బాబు ఆదేశాలతో..-50 శాతం సబ్సిడీతో కుట్టు మిషన్లు అందజేత**



**వెల్దుర్తి,మేజర్‌న్యూస్ :** మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నదే లక్ష్యంగా కుట్టు మిషన్లను గ్రామ స్వరాజ్యం స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా పత్తికొండ ఎమ్మెల్యే కే ఈ శ్యాం బాబు గారి ఆదేశాల మేరకు 50 శాతం సబ్సీడీ కింద అందిస్తున్నట్లు శ్రీగిరి గోవర్ధనగిరి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు ఎల్ఈ .జ్ఞానేశ్వర్ గౌడ్ అన్నారు. మార్కెట్లో రూ. 13200 పడుతున్నటువంటి కుట్టు మిషన్లను 50 శాతం సబ్సిడీతో రూ. 6700 లకు శ్రీగిరి గోవర్ధనగిరి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కుట్టు మిషన్లు ఇవ్వడం జరుగుతున్నదని తెలిపారు. ఆసక్తి గలవారు ఎల్ఈ .జ్ఞానేశ్వర్ గౌడ్ ని సంప్రదించగలరని కోరారు. ఈ సందర్భంగా ఆదివారం మండలంలోని సిద్ధనగట్టు, సర్పరాజపురం, రత్నపల్లి ,నర్సాపురం తదితర గ్రామాలలో కుట్టు మిషన్లను పంచడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సూదేపల్లి జయరాముడు సిద్ధనగట్టు వెంకటేశ్వర్లు వడ్డే మల్లికార్జున వడ్డే వెంకటేశ్వర్లు టి రామ మద్దిలేటి శివకృష్ణ రామ గోపాల్ తదిరులు పాల్గొన్నారు.

## "ప్రజా ఉద్యమాన్ని" విజయవంతం చేద్దాం..

**-డోన్ నియోజకవర్గ వైస్సార్సీపీ నాయకులు..**

**డోన్ రూరల్ మేజర్ న్యూస్ :** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈ నెల 12న వైఎస్ఆర్సిపి చేపట్టబోతున్న ప్రజా ఉద్యమం కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాంఅనిడోన్ , బేతంచర్ల ఎంపీపీలు రేగటి రాజశేఖర్ రెడ్డి ,బుగ్గన నాగభూషణం రెడ్డి , డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ , వైస్ చైర్మన్ జాకీర్ హుస్సేన్ ,ప్యాపిలి వైసీపీ నాయకులు మెట్టు వెంకటేశ్వర రెడ్డి,డోన్ పట్టణాధ్యక్షులు మల్లికార్జున రెడ్డి ,డోన్ మండల అధ్యక్షుడు సోమేష్ యాదవ్‌లు పిలుపునిచ్చారు. ఆ మేరకు ఆదివారం స్థానిక వైసీపీ కార్యాలయంలో ప్రజా ఉద్యమం పోస్టర్‌లను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ఆర్థిక మంత్రి బుగ్గల రాజేంద్రనాథ్ ఈ నెల 12న డోన్ నియోజకవర్గం లో చేపట్టబోయే ప్రజా ఉద్యమం కార్యక్రమానికి హాజరవుతారని కావున నియోజకవర్గంలోని వైసీపీ శ్రేణులు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం



చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ టి ఈ దినేష్ గౌడ్ ,ఆర్ ఇ రాజవర్ధన్,బేతంచర్ల మండల కన్వీనర్ తిరుమలేశ్వర్ రెడ్డి, గూని నాగరాజు ,రామచంద్రుడు , అడ్వకేట్ నాగభూషణం రెడ్డి ,బేతంచెర్ల టౌన్ కన్వీనర్ పిట్టల జాకీర్ హుస్సేన్ ,క్వాలిటీ అబ్దుల్లా,చంద్ర,గడ్డం సురేష్,పెయింటర్ వెంకటేష్,చిగురుమానుపేట దిలీప్,చలం వంశీ,కౌన్సిలర్లు,పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## త్వరితగతిన మలుపు విస్తరణ పనులు



షాపులను తొలగించిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న కమీషనర్

**కర్నూలు (కెఎంసి), మేజర్‌న్యూస్ :** నగరంలోని ప్రజా భద్రత, సౌకర్యార్థం, బుధవారపేట మెడికల్ కాలేజీ మలుపు విస్తరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని నగరపాలక కమీషనర్ పి విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. ఆదివారం కమీషనర్ బుధవార పేట మలుపు వద్ద రహదారి విస్తరణకు అడ్డంకిగా ఉన్న షాపులను తొలగించిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఆర్అండ్‌బి అధికారులతో సమన్వయం చేసుకుని వెంటనే రహదారి నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించాలని, డ్రైనేజీ కాలువ అనుసంధానానికి సైతం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ 4.75సెంట్లలో ఉన్న 7షాపులను మసీదు కమిటీ సభ్యులు స్వచ్ఛంధంగా తొలగించారని, ఆ ప్రదేశంలో రహదారి, డ్రైనేజీ కాలువల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. తద్వారా ట్రాఫిక్ సాఫీగా సాగేలా ఏర్పాట్లు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఎంఈ మనోహర్ రెడ్డి, డిఈఈ గిరిరాజ్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఆర్యవైశ్యుల కార్తీక వనసమారాధన



**బనగానపల్లె,మేజర్ న్యూస్ :** ఆధ్యాత్మికత, ఐక్యతకు స్నేహ భావాలకు కార్తీక మాస వన భోజన మహోత్సవాలు ప్రతీకలని ఆర్యవైశ్యసంఘం అధ్యక్ష, కార్యదర్శులు గాధంసెట్టి వేణు గోపాల్, శ్రీరామ సుబ్రమణ్యంలు అన్నారు. ఆదివారం బనగానపల్లె పట్టణంలోని అవుకు మెట్ట సమీపంలోని శ్రీ షిరిడి సాయి మందిరంలో నిర్వహించిన కార్తిక వనభోజన మహోత్సవాల కార్యక్రమంలోవారు మాట్లాడారు. కార్తీక మాస వన భోజనమహోత్సవాల ద్వారా ఆధ్యాత్మిక భావాలు సభ్యుల మధ్య సోదర భావాలు పెంపొందుతాయన్నారు. సామాజిక సేవా రంగాల్లో ఆర్యవైశ్యులు అగ్రస్థానంలో నిలిచి అందరి కి ఆదర్శంగా ఉండాలన్నారు. పూర్వం నుంచి సమాజ శ్రేయస్సు కోసం వనభోజన మహోత్సవాలు ఆచారంగా నిర్వహిస్తున్నామన్నారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గాధంసెట్టి వేణుగోపాల్, జనరల్ సెక్రటరీ శ్రీరామ సుబ్రహ్మణ్యంల ఆధ్వర్యంలో జరిగిన ఈ మహోత్సవంలో ముందుగా ఉదయం నుంచి ఆర్యవైశ్య మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కార్తీక దీపాలు వెలిగించారు. అనంతరం ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు.

## వైభవంగా పల్లకి ఉత్సవం

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లకు ఆదివారం రాత్రి పల్లకి ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. లోక కళ్యాణం కోసం శ్రీ స్వామి అమ్మవార్లకు పల్లకీ ఉత్సవాన్ని జరిపించారు. లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించి..మహాగణపతి పూజ అనంతరం శ్రీ స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచార పూజలు నిర్వహించారు. ఈవో శ్రీనివాసరావు,అధికారులు,అర్చక స్వాములు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వానికి ప్రజా వ్యతిరేకత మొదలయ్యింది

**-మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ చేస్తే సహించేది లేదు...**

**-ఈనెల 12న పత్తికొండలో జరిగే ప్రజా ఉద్యమాన్ని విజయవంతం చేయండి...**

**-రైతులను ఆదుకోవడంలో విఫలమైన కూటమి ప్రభుత్వం...**

**-ప్రజా ఉద్యమం పోస్టర్ను విడుదల చేసిన మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి....**

**వెల్దుర్తి రూరల్ మేజర్ న్యూస్:** రాష్ట్రానికి సుపరిపాలన అందించడంలో కూటమి ప్రభుత్వానికి ప్రజా వ్యతిరేకత మొదలైందని పత్తికొండ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఈనెల 12న మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టి ప్రజా ఉద్యమ కార్యక్రమం పోస్టర్ను పత్తికొండ వైయస్సార్ పార్టీ అబ్జర్వర్ తెర్నకల్లు సురేంద్రనాథ్ రెడ్డి వెల్దుర్తి మండల వైసిపి నాయకులతో కలసి పోస్టర్ను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ నిర్ణయాన్ని రద్దు చేయాలని ప్రజల హక్కులను ప్రజలకే చెందాలని ఉద్దేశంతో ఈ నెల 12వ తేదీన పత్తికొండలో భారీ ర్యాలీని నిర్వహించడం జరుగుతుందన్నారు. పత్తికొండలో జరిగే ఈ ప్రజా ఉద్యమ పోరాటానికి నియోజకవర్గంలోని ఐదు మండలాల నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, విద్యావేత్తలు, మేధావులు భారీ ఎత్తున హాజరై ఆర్డీవో గారికి వినతి పత్రం అందించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రజలకు




నాణ్యమైన ఉచిత వైద్యం అందించడం బాధ్యతగా వహించి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలల నిర్మాణానికి శ్రీకారం చుట్టారన్నారు వాటిలో ఏడు మెడికల్ కళాశాలలు పూర్తి అయి క్లాసులు జరుగుతున్నాయన్నారు మిగతావి నిర్మాణ దశలో కొనసాగుతున్నాయన్నారు. రాష్ట్రంలో కోటిసంతకాల సేకరణ దిగ్విజయంగా సాగుతుందన్నారు. ఈనెల 22వ తేదీన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డితో కలసి రాష్ట్ర గవర్నర్‌కి కోటి సంతకాల లిస్టును అందించడం జరుగుతుందన్నారు. ఈ కూటమి ప్రభుత్వంలో రైతులకు మద్దతు ధర, గిట్టుబాటు ధర లేక రైతన్నలు ఆత్మహత్యలు చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. రైతన్నలు లక్షల రూపాయల్లో ఖర్చుపెట్టిన ఉల్లి టమోటా పత్తి పంటలు వేసి నష్టపోయారన్నారు. ఉల్లి రైతులకు ఎకరాకు 50వేల రూపాయలు ఇస్తామని ఈ కూటమి ప్రభుత్వం మోసం చేసిందన్నా రు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్నా మన్నారు. పత్తికొండ నియోజకవర్గ అబ్జర్వర్ తెర్నకల్ సురేంద్ర నాథ్ రెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ పై ప్రజా ఉద్యమం కొనసాగుతుందన్నారు ఈనెల 12న పత్తికొండలో మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ ఆధ్వర్యంలో ఈ ప్రజా ఉద్యమాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని ప్రజలు, బడుగు బలహీన వర్గాల వారు, ప్రజాసంఘాలవారు, మేధావులు, విద్యావేత్తలు, కార్యకర్తలు కలిసి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి ఆర్టిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్తూరు వెంకటేశ్వర్‌రెడ్డి,జడ్పిటిసిదాదిపోగుసుంకన్న,వెల్దుర్తిమేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ముత్యాల శైలజ, వైయస్సార్ అనుబంధ విభాగాల యూత్ వింగ్ అధ్యక్షులు నర్సింగ్ అశోక్ కుమార్ రెడ్డి, శరభారెడ్డి, నార్లపురం సర్పంచ్ బి. కోటిరెడ్డి, గట్టు ఆరిఫ్, నర్సాపురం కృష్ణారెడ్డి, బింగి దొడ్డి జగన్మోహన్ రెడ్డి,ఆవుల వెంకటేశ్వర్లు,సుదేపల్లె వెంకటేశ్వర్ రెడ్డి, గోవర్ధనగిరి కేశవ్, రంగన్న,రామళ్లకోట డీలర్‌శ్రీను,ముత్యాలదేవరాజు,హనుమంతు, రామళ్లకోట భాష, వైకాపా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న ఏ బాధ్యత పెట్టినా సీకరిస్తా ..

**★ఎమ్మిగనూరులో బుట్టా ఫౌండేషన్ సేవలు కొనసాగుతాయి**
**★పార్టీ క్యాడర్ అంతా వైకాపాకే పనిచేస్తుంది**
**★పార్టీ కార్యలయం మార్పుమాత్రమే ఉంటుంది .. బుట్టా రేణుక**

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** వైకాపా అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తనపై ఏలాంటి బాద్యతలు పెట్టినా వాటిని స్వీకరించి సమర్థవంతంగా నిర్వహించడం జరుగుతుందని కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త బుట్టారేణుక పేర్కొన్నారు. ఆదివారం ఎంపి క్యాంప్ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ వైకాపా శ్రేణులు ఎవరూ అధైర్య పడకండి పార్టీ క్యాడర్ అంతా జగనన్న ఆశయంలో ముందుకు పోవాలన్నారు. ఆయన నిర్ణయానికి కట్టుబడిగా వైకాపా బలోపేతానికి కృషి చేస్తుదనే నమ్మకం ఉందన్నారు. 2029 ఎన్నికల నాటికి కర్నూలు జిల్లాలో పార్టీని పుంజకునేలా శ్రమిద్దాం అన్నారు. ఎమ్మిగనూరు ప్రజలకు బుట్టా ఫౌండేషన్ సేవలు కొనసాగుతాయన్నారు. ప్రస్తుతం ఉన్న పార్లమెంట్ పార్టీ కార్యలయంను మరోచోటికి మార్చడం జరుగుతుందన్నారు. ఫుట్‌బాల్ క్రీడాకారులకు దుస్తులు, బూట్లును బుట్టా ఫౌండేషన్ ఆద్వర్యంలో అందించారు ఈ సందర్భంగా బుట్టా ఫౌండేషన్ అధినేత బుట్టా నీలకంఠప్ప మాట్లాడుతూ క్రీడాకారులకు తమ వంతుగా సహకారం


క్రీడాకారులతో బుట్టా దంపతులు

ఉంటుందన్నారు. వైకాపా సీనియర్ నాయకులు కొమ్మురాజశేఖర్ అన్న కుమారిడి ఇంట్లో జరిగిన వివాహానికి నాడు హాజరు కాని బుట్టా దంపతులు ఆదివారం నూతన వదువరులను ఆశీర్వదించారు. అనంతరం మద్యాన్న కోడుమూరు నియోజకవర్గం లద్దగిరిలో వైకాపా నాయకులు కోట్ల హరి చక్రపాణిరెడ్డి ఇంట శ్రీ సత్యనారాయణ వ్రతంతో పాల్గొని బుట్టా దంపతులు నూతన వధువరులను ఆశీర్వదించారు. వారి వెంట వైకాపా జిల్లా ఉపాధ్యక్షులు కెఆర్ మురారిరెడ్డి , మున్సిపల్ వైస చైర్మన్ నజీర్ అహమ్మద్, పాల శ్రీనివాసరెడ్డి . యువజన నాయకులు బసిరెడ్డి, మహబూబ్‌బేగ్, మధు, మల్లికార్జున, కొమ్మురాజు, బోయరాజు సునీల్‌కుమార్ , కోడికొండ నరసింహులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నంద్యాల ఐఎంఏ అకడమిక్ విభాగం అధ్యక్షురాలిగా డాక్టర్ మల్లీశ్వరీ

**-కార్యదర్శిగా డాక్టర్ లలిత,**
**కోశాధికారిగా డాక్టర్ శశికిరణ్**


డాక్టర్.మల్లీశ్వరి


డాక్టర్.లలిత కుమారి


డాక్టర్.శశి కిరణ్

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నంద్యాల శాఖకు అనుబంధంగా ఉన్న అకాడమీ ఆఫ్ మెడికల్ స్పెషాలిటీస్ నంద్యాల శాఖకు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా డాక్టర్ మల్లీశ్వరి, కార్యదర్శిగా డాక్టర్ జి. లలిత కుమారి, కోశాధికారిగా డాక్టర్ శశికిరణ్, ఉపాధ్యక్షులుగా డాక్టర్ హిందూమతి, డాక్టర్ భారతి, సంయుక్త కార్యదర్శులుగా డాక్టర్ గెలివి సిద్ధార్థ, డాక్టర్ మణిదీప్, కార్యవర్గ సభ్యులుగా డాక్టర్ దుర్గాప్రసాద్, డాక్టర్ పాండు రంగారావు, డాక్టర్. ఎం.శ్రీనివాసులు,డాక్టర్ నాగరాజా రెడ్డి ,డాక్టర్ మహబూబ్ బాషా, డాక్టర్ రాజశేఖర్ రెడ్డి ఎన్నుకోబడ్డారు. ఈ విభాగానికి,నంద్యాల ఐఎంఏ కు కోఆర్డినేటర్ గా డాక్టర్ సుసుమ వ్యవహరిస్తారు. ఈ సందర్భంగా నూతన అకాడమీ ఆఫ్ మెడికల్ స్పెషాలిటీస్ నంద్యాల శాఖ కార్యవర్గానికి ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు,రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ విజయ భాస్కర రెడ్డి,రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన్ రెడ్డి,డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ లక్ష్మీ సౌజన్య,డాక్టర్ వసుధ, డాక్టర్ హరిత అభినందనలు తెలిపారు. అకాడమీ ఆఫ్ మెడికల్ స్పెషాలిటీస్ నంద్యాల శాఖ అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నుకోబడ్డ డాక్టర్ మల్లీశ్వరి, డాక్టర్ లలిత కుమారి మాట్లాడుతూ వైద్యులకు నిరంతర వైద్య విద్యా కార్యక్రమాలు నిర్వహించి, వివిధ స్పెషాలిటీ విభాగాలలో వస్తున్న ఆధునిక వైద్య విధానాలు,నూతన పరికరాలపై అవగాహన సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. తద్వారా వైద్యులు ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడానికి దోహదపడుతుందన్నారు.

# పటిష్ట భద్రతా చర్యలు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :**

జిల్లాలో ఎలాంటి నేరాలు జరుగకుండా పటిష్ట భద్రతా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆదివారం జిల్లాలోని ఆయా స్టేషన్ల పరిధిలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు తావులేకుండా గస్తీ నిర్వహించి తనిఖీలు ముమ్మరం చేసి విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని పోలీసులు అనుమానస్పద వ్యక్తులు, వాహనాలు తనిఖీ చేపట్టడం, రోడ్డు ప్రమాదాల నివారణ, ఓపెన్ డ్రింకింగ్‌ల కట్టడిపై దృష్టి సారించి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తు న్నారన్నారు. దూర ప్రాంతాలకు వెళ్లే వాహనాలను రాత్రి సమయాల్లో తనిఖీలు చేసి రికార్డులు పరిశీలించి రోడ్డు భద్రతలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు.



# శ్రీ చౌడేశ్వరీ దేవి ఆలయ అభివృద్ధికి విరాళం

**బనగానపల్లెరూరల్‌మేజర్,న్యూస్:** నందవరంలో వెలిసిన సాక్షిమాత శ్రీ చౌడేశ్వరీ అమ్మవారి ఆలయ అభివృద్ధికి హైదరాబాద్ వాస్తవ్యులు రెబ్బా భరత్ కుమార్ వారి ధర్మపత్ని సంగీత, వారి కుటుంబ సభ్యులు రూ. 50వేల రూపాయల విరాళాన్ని ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మెన్ పి.వి కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులకు అందజేశారు. ఆలయ అర్చకులు దాతలను సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు.


విరాళం అందజేస్తున్న దృశ్యం

# వ్యక్తిగత సమాచారం గోప్యత అవసరం

**-పొలకల్‌లో సైబర్ నేరాల పట్ల ప్రజలకు ఎస్సై అవగాహన**



**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వ్యక్తిగత సమాచారం గోప్యత ఉంచాలని, ఇతరులతో సెర్ చేయరాదని మండల ఎస్సై చూపించారు. ఆదివారం మండల పరిధిలోని పొలకల్ గ్రామంలో ప్రజలకు సైబర్ క్రైమ్,రోడ్డు భద్రతా,మహిళ భద్రత,శాంతి భద్రతలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై వేణుగోపాలరాజు మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా,శాంతిభద్రతలకు భంగం వాటిల్లకుండా, మహిళల పట్ల గౌరవాన్ని ప్రదర్శిస్తూ, అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలని సూచించారు. అదేవిదంగా సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు పట్ల మొత్తంగా ఉండాలని బ్యాంకు ఎకౌంటుసమాచారం, ఏటీఎం పిన్, ఓటిపి వంటి వాటిని ఇతరులకు షేర్ చేయరాదని అదేవిధంగా వ్యక్తిగత గోప్యత పాటించాలని సూచించారు. గ్రామంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే అట్టివారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# మందుబాబులకు అడ్డాగా.. అహోబిలం హై స్కూల్ మైదానం

**ఆళ్లగడ్డ ,మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ మండలం దిగువ అహోబిలం గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలోని మైదానంలో మందుబాబులు పగలు రాత్రి తేడా లేకుండా మద్యం సేవిస్తుండడంతో ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సాక్షాత్తు చదువుల తల్లి నిలయం అయిన విద్యాలయంలో ఎక్కడపడితే అక్కడవిచ్చలవిడిగా మద్యం సీసాలు దర్శనమిస్తున్నాయి. ఓపెన్ డ్రింకింగ్ పై ఒకవైపు పోలీసులు చర్యలు తీసుకుంటున్న ఫలితం శూన్యం. గతంలో డ్రోన్ ల ద్వారా పోలీసులు నిఘా ఉంచడంతో ఓపెన్ డ్రింకింగ్ అదుపులోకి వచ్చినా.. ఇటీవల కాలంలో మళ్ళీ మందుబాబులు రెచ్చిపోతూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఎక్సైజ్, పోలీసు శాఖ అధికారులు ఈ విషయంపై దృష్టి సారించాలని అహోబిలం గ్రామ ప్రజలు కోరుతున్నారు.



# రౌడీషీటర్లకు కౌన్సిలింగ్

**కోసిగి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన కోసిగిలో రౌడీషీటర్లకు ఎస్ఐ రమేష్‌రెడ్డి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రౌడీషీటర్లు గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పపడవద్దని సూచించారు. గొడవలు, అల్లర్లు వంటివాటిని సృష్టిస్తే కఠినచర్యలు తప్పవన్నారు. దానితోపాటు గొడవలకు రెచ్చగొట్టి ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో అల్లర్లు సృష్టించవద్దని హెచ్చరించడం జరిగింది.


రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇస్తున్న యస్ఐ రమేష్‌రెడ్డి

# ముఖ్యమంత్రి చంద్రబాబు కుటిలరాజకీయాలు చేస్తున్నారు..!

**-విద్య, వైద్య రంగాన్ని నిర్వీర్యం చేస్తున్న తెదేపా ప్రభుత్వం**
**-ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయొద్దు**
**-కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గంగుల నాని, భూమా కిషోర్ రెడ్డి**

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు కొట్టిన రాజకీయాలు చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే గంగుల నాని ఆరోపించారు. ఆదివారం మున్సిపాలిటీలోని ఎల్ ఎం కాంపౌండ్ లో ప్రభుత్వ మెడికల్ కాలేజీ లను ప్రైవేటీకరణ చేయడాన్ని నిరసిస్తూ ప్రజల నుండి స్వచ్ఛందంగా సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గంగుల నాని మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీ లను చేయడాన్ని నిరచిస్తూ రాష్ట్ర పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు ప్రతి గ్రామంలో ప్రజల నుండి సంతకాల కార్యక్రమాన్ని స్వచ్ఛందంగా చేపట్టడం జరిగిందన్నారు. ప్రతి పేదవాడికి వైద్యం అందుబాటులో ఉండాలని వైద్య విద్య అందరికీ అందాలన్న ఆకాంక్షతో వైసీపీ హయాలో రాష్ట్రంలో 17 ప్రభుత్వమెడికల్ కాలేజీ లను మా అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందులో ఏడు ప్రభుత్వమెడికల్ కాలేజీలు పూర్తికాక 10 మెడికల్ కాలేజీలు వివిధ దశలో ఉన్నాయన్నారు. వాటిని పూర్తి చేసేందుకు ఐదువేల కోట్లు అవుతుందని మా దగ్గర నిధులు లేవని తెరేపా ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీ కరణ చేసేందుకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఆనాడు నిరుపేద విద్యార్థులు కూడా ఉన్నత విద్య అభ్యసించాలని దివంగత ముఖ్యమంత్రి వైయస్సార్ ఫీజు రీఎంబర్స్మెంట్ పథకాన్ని తీసుకువస్తే దానికి అనుసంధానంగా వైసిపి ప్రభుత్వం అమ్మఒడి, ఫీజు రియంబర్స్మెంట్ విధానాన్ని అర్హులందరికీ అందివ్వడం జరిగిందన్నారు. వైద్యము ,విద్య అందరికీ అందుబాటులో ఉండాలని వైసీపీ ప్రభుత్వం ఆలోచిస్తే తెదేపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వాటి నిర్వీర్యం చేయడం జరిగింది అన్నారు. తల్లికి వందనం పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించారని ముఖ్యమంత్రి చంద్రబాబు పుట్టిన రాజకీయాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. పి పి కి వ్యతిరేకంగా ఆళ్లగడ్డ పట్టణంలో 12న జరిగే ర్యాలీని అందరూ జయప్రదం చేయాలని ఆయన కోరారు. రాష్ట్ర వైసీపీ కార్యదర్శి భూమా కిషోర్ రెడ్డి మాట్లాడుతూ విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించిందన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయకుండా అడ్డుకునేందుకే తాము కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రజల మద్దతు చేపట్టడం జరిగింది అన్నారు. మా అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఒక విజన్తోనే గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేస్తే తెదేపా ప్రభుత్వం సచివాలయాల పేరును విజన్ యూనిట్లుగా మార్చి వేస్తుందన్నారు. విద్య వైద్య రంగాలను నిర్వీర్యం చేసే విధంగా ముఖ్యమంత్రిచంద్రబాబు కుట్ట చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కౌన్సిలర్ గొట్లూరు సుధాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కూలూరు నరసింహారెడ్డి, అంబటి మహేశ్వర్ రెడ్డి, సింగం వెంకటేశ్వర్ రెడ్డి, నాగిరెడ్డి పల్లె శంకర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, మాదం చెన్నయ్య, కేకే మున్సిపాలిటీ కౌన్సిల్ సభ్యులు రమేష్ గౌడ్, గంగుల రామిరెడ్డి పెద్ద సంఖ్యలో వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


సంతకాల సేకరణ చేస్తున్న దృశ్యం

సూర్య

సోమవారం 10 నవంబరు 2025

AP - TET

# APTET నోటిఫికేషన్-2025

**త్వరలో మరో డీఎస్సీ నోటిఫికేషన్ రానున్న నేపథ్యంలో డీఎస్సీకి అర్హత ఐన టెట్ పరీక్ష నోటిఫికేషన్ వెలువడింది. 2011కు ముందు ప్రభుత్వ పాఠశాలల్లో నియమితులైన ఉపాధ్యాయులందరూ టెట్ పరీక్ష రాయాల్సి రావటం, నూతనంగా డీఎస్సీకి అర్హత సాధించిన అభ్యర్థులు, గతంలో టెట్‌లో అర్హత సాధించలేక పోయిన అభ్యర్థులతో పాటు తమ స్కోరు మెరుగు పరచు కోవాలనుకునే వారికి ప్రస్తుత టెట్ నోటిఫికేషన్ ఓ సువర్ణావకాశం, ఈ నేపథ్యంలో టెట్ 2025పరీక్ష విధానం.. సిలబస్, అర్హత మార్కులు, తదితర వివరాలు తెలుసుకుందాం..**

ఆంధ్రప్రదేశ్ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్ 2025) విద్యాశాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ అక్టోబర్ 24 నుంచి ప్రారంభమైంది. అర్హత కలిగిన అభ్యర్థులు నవంబర్ 23, 2025వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. సుప్రీంకోర్టు తీర్పుతో 2011కు ముందు ప్రభుత్వ పాఠశాలల్లో నియమితులైన ఉపాధ్యాయు లందరూ టెట్ పరీక్ష రాయాల్సి ఉండటంతో నిరుద్యోగ అభ్యర్థులతో పాటు ఇన్ సర్వీస్ టీచర్లకు సైతం టెట్ రాసేందుకు అవకాశం కల్పించారు. టెట్ పరీక్ష డిసెంబర్ 10న రాష్ట్ర వ్యాప్తంగా పలు పరీక్ష కేంద్రాల్లో రెండు షిఫ్టుల్లో ఆన్‌లైన్ విధానంలో నిర్వహించనున్నారు. టెట్ ఫలితాలు వచ్చే ఏడాది జనవరి 19న వెలువడనున్నాయి.

ఈసారి టెట్ దరఖాస్తు ఫీజును పెంచారు. ఒక్కో పేపర్‌కు రూ.1000 చొప్పున దరఖాస్తు ఫీజు చెల్లించాలని పేర్కొంది. అంటే ఒక అభ్యర్థి 2 పేపర్లకు పరీక్ష రాస్తే రూ. 2 వేలు పరీక్ష ఫీజుగా చెల్లించాలి. పేపర్ 1 ఏ, పేపర్ 1 బి, పేపర్ 2 ఏ, పేపర్ 2 బి మొత్తం 4 పేపర్లకు టెట్ పరీక్ష ఉంటుంది. ఎన్ని పేపర్లు రాస్తే అన్నింటికీ వేర్వేరుగా ఫీజు కట్టాలి. నోటిఫికేషన్, సమాచార బులెటిన్, పరీక్షల షెడ్యూలు, సిలబస్, అభ్యర్థులకు సూచనలు, అర్హతలు వంటి వివరాలును https://aptet. apcfss.in, http://cse. ap.gov.in వెబ్‌సైట్‌లో చూడవచ్చు.

**ముఖ్య వివరాలు**

- టెట్‌ను పేపర్-1ఎ, 1బి, పేపర్-2ఎ, 2బిల పేరుతో మొత్తం నాలుగు పేపర్లుగా నిర్వహించనున్నారు.
- పేపర్-1ఎ ఒకటి నుంచి అయిదో తరగతి వరకు ఉపాధ్యాయులుగా బోధించాలనుకునే వారు రాయాల్సిన పరీక్ష.
- పేపర్-1బి అనేది ఒకటి నుంచి 5వ తరగతి వరకు స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్‌గా పనిచేయాలనుకునే వారు రాయాల్సి ఉంటుంది. స్పెషల్ ఎడ్యుకేషన్ స్కూల్స్‌లో టీచర్లకు ఈ పేపర్ ఉత్తీర్ణత తప్పనిసరి అనే ఎన్‌సీటీఈ నిబంధనలకు అనుగుణంగా దీన్ని ప్రవేశ పెట్టారు.
- పేపర్-2ఎ ఆరు నుంచి ఎనిమిదో తరగతి వరకు స్కూల్ అసిస్టెంట్‌గా బోధించాలనుకునే వారు ఉత్తీర్ణత సాధించాల్సిన పేపర్.
- పేపర్-2బి ఆరు నుంచి 8వ తరగతి వరకు స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్స్‌గా బోధించాలనుకునే వారు అర్హత సాధించాల్సి ఉంటుంది.
- లాంగ్వేజ్ టీచర్ పోస్ట్‌లకు దరఖాస్తు చేసుకున్న వారు సదరు లాంగ్వేజ్ ఆప్షనల్ సబ్జెక్టుగా బ్యాచిలర్ డిగ్రీ లేదా బ్యాచిలర్ ఆఫ్ ఓరియెంటల్ లాంగ్వేజ్ ఉత్తీర్ణులవ్వాలి. లేదా సంబంధిత లాంగ్వేజ్‌లో పీజీ ఉత్తీర్ణతతో పాటు లాంగ్వేజ్ పండిట్ ట్రైనింగ్ సర్టిఫికేట్ కోర్సు లేదా సదరు లాంగ్వేజ్ మెథడాలజీతో బీఈడీలో ఉత్తీర్ణత తప్పనిసరి.

**పరీక్ష విధానం:**

- ఏపీ టెట్ పరీక్షను ఆన్‌లైన్‌లో కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ విధానంలో నిర్వహిస్తారు. రోజుకు రెండు సెషన్లలో ఉంటుంది. మొదటి సెషన్ ఉదయం 9.30 నుంచి 12 గంటల వరకు, రెండో సెషన్ మధ్యాహ్నం 2.30 నుంచి 5 గంటల వరకు ఉంటుంది. పరీక్షల కోసం రాష్ట్రవ్యాప్తంగా కేంద్రాలను ఎంపిక చేశారు. రాష్ట్రం బయట ఉన్నవారి కోసం సెంటర్లను హైదరాబాద్, చెన్నై, బెంగళూరు తదితర ప్రాంతాలలో ఏర్పాటు చేయనున్నారు.

పరీక్ష ఫీజు: రూ.1000.

దరఖాస్తువిధానం: ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.



**సిలబస్, పరీక్షా విధానం**

- టెట్ పేపర్1ఎ, 1బి, పేపర్2ఎ, 2బిలను 150 మార్కులకు నిర్వహిస్తారు.
- అన్ని పేపర్లు ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటాయి. ప్రతి పేపర్‌కు 2:30 గంటల సమయం అందుబాటులో ఉంటుంది.
- ఏపీ టెట్‌లోని అన్ని పేపర్లలోనూ అభ్యర్థులు తప్పనిసరిగా కనీస ఉత్తీర్ణత మార్కులు పొందాలి. ఒక్కసారి అర్హత సాధిస్తే జీవిత కాలంపాటు సంబంధిత సర్టిఫికెట్ తో డీఎస్సీ రాయవచ్చు.
- టెట్ లో మార్కులకు డీఎస్సీలో వెయిటేజ్ ఉంది. 20 శాతం మార్కులు డీఎస్సీలో యాడ్ అవుతాయి. టెట్ ,డీఎస్సీ రెండింట్లో వచ్చిన మార్కుల ఆధారంగా తుది జాబితాను రూపొందించి ఫలితాలను విడుదల చేస్తారు.

**విభాగాలు మార్కుల వివరాలు...**

**పేపర్-1ఎ, -1బి :**

- పేపర్-1ఎ, పేపర్-1బిలను అయిదు విభాగాల్లో 150 మార్కులకు నిర్వహిస్తారు. చైల్డ్ డెవలప్‌మెంట్ & పెడగాజీ: లాంగ్వేజ్-1, లాంగ్వేజ్-2, మ్యాథమేటిక్స్, ఎన్విరాన్‌మెంటల్ స్టడీస్ సబ్జెక్టులు ఉంటాయి. ఒక్కో విభాగం నుండి 30 ప్రశ్నలు చొప్పున మొత్తం 150 ప్రశ్నలు అడుగుతారు. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు చొప్పున 150 మార్కులకు పరీక్ష నిర్వహిస్తారు. లాంగ్వేజ్-1 సబ్జెక్ట్ కింద తెలుగు, ఉర్దూ, హిందీ, బెంగాలీ, కన్నడ, మరాఠీ, తమిళం, గుజరాతీ లాంగ్వేజ్‌లను ఎంచుకోవచ్చు.

**పేపర్-2ఎ :**

ఈ పేపర్‌లో నాలుగు విభాగాలు ఉంటాయి. చైల్డ్ డెవలప్‌మెంట్ & పెడగాజీ 30 ప్రశ్నలు -30 మార్కులు, లాంగ్వేజ్-1 : 30 ప్రశ్నలు -30 మార్కులు, లాంగ్వేజ్-2, ఇంగ్లీష్ : 30 ప్రశ్నలు - 30 మార్కులు, సంబంధిత సబ్జెక్ట్ : 60 ప్రశ్నలు-60 మార్కులకు పరీక్ష ఉంటుంది. మొత్తం 150 ప్రశ్నలు - 150 మార్కులకు పరీక్ష నిర్వహిస్తారు. నాలుగో విభాగంగా నిర్వహించే సంబంధిత సబ్జెక్ట్ విషయంలో... మ్యాథమాటిక్స్ & సైన్స్ టీచర్స్ అభ్యర్థులు మ్యాథ్స్ & సైన్స్ విభాగాన్ని, సోషల్ టీచర్లు సోషల్ స్టడీస్ విభాగాన్ని, లాంగ్వేజ్ టీచర్లు సంబంధిత లాంగ్వేజ్‌ను ఎంచుకొని పరీక్ష రాయాలి.

**పేపర్-2బి :**

పేపర్-2బిని కూడా పేపర్-2ఎ మాదిరిగా నాలుగు విభాగాల్లో నిర్వహిస్తారు. మొదటి మూడు విభాగాలు పేపర్-2ఎ లోనివే ఉంటాయి. నాలుగో విభాగంగా డిజెబిలిటీ స్పెషలైజేషన్ సబ్జెక్ట్ & పెడగాజీ ఉంటుంది. ఈ విభాగంలో 60 మార్కులకు - 60 ప్రశ్నలతో పరీక్ష నిర్వహిస్తారు. మొత్తం నాలుగు విభాగాలు కలిపి 150 ప్రశ్నలతో 150 మార్కులకు పరీక్ష ఉంటుంది. నాలుగో విభాగంలో అభ్యర్థులు తాము స్పెషల్ ఎడ్యుకేషన్ కోర్సులో చదివిన సబ్జెక్టును ఎంచుకోవాల్సి ఉంటుంది. అన్నిపేపర్లు ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటాయి. ప్రతి పేపర్‌కు 2.30 గం.ల సమయం ఉంటుంది.

**అర్హతలు ....**

- టెట్ పేపర్1-ఎకు 50 శాతం మార్కులతో ఇంటర్ ఉత్తీర్ణతలో పాటు డిప్లమా ఇన్ ఎడ్యుకేషన్ ఉత్తీర్ణులై ఉండాలి.
- పేపర్ 1-బికు 50 శాతం మార్కులతో ఇంటర్ ఉత్తీర్ణతలో పాటు స్పెషల్ ఎడ్యుకేషన్‌లో డిప్లమా ఉత్తీర్ణులై ఉండాలి.
- పేపర్ 2-ఎ కు 50 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణతలో పాటు బీఈడీ ఉత్తీర్ణులై ఉండాలి.
- పేపర్2-బికు 50శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణత లో పాటు స్పెషల్ ఎడ్యుకేషన్‌లో బీఈడీ ఉత్తీర్ణులై ఉండాలి. దీనికి సంబంధించిన పూర్తి వివరాలకు http://cse.ap.gov.inవెబ్‌సైట్ చూడండి.

**టెట్‌లో అర్హత సాధించాలంటే....**

టెట్‌లో అర్హతకు ఓసీ అభ్యర్థులు 60శాతం (90 మార్కులు) బీసీ అభ్యర్థులు 50శాతం (75 మార్కులు), ఎస్సీ,ఎస్టీ,పీహెచ్ అభ్యర్థులు 40శాతం (60 మార్కులు) సాధించాలి.

- డీఎస్సీలో టెట్ మార్కులకు 20 శాతం వెయిటేజీ ఉంటుంది.
- టెట్, డీఎస్సీ పరీక్షలను కంప్యూటర్ ఆధారంగా నిర్వహించనున్నారు.
- ఇతర వివరాలు, సందేహాలకు ఈ కింది హెల్ప్‌లైన్ నెంబర్లను సంప్రదించండి.

8121947387, 8125046997, 7995649286, 7995789286, 9963069286, 6281704160

**మంచి మార్కులకు సూచనలు:**

- చైల్డ్ డెవలప్‌మెంట్ & పెడగాజీలో ఇన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్, శిశువు విద్యా ప్రణాళిక, బోధన పద్ధతులు, మూల్యాంకనం, నాయకత్వం, గైడెన్స్, కౌన్సెలింగ్ గురించి అధ్యయనం చేయాలి.
- లాంగ్వేజ్-1లో స్కూలుస్థాయిలో తెలుగుసబ్జెక్ట్ పుస్తకాలతో పాటు తెలుగు బోధన పద్ధతులను చదవాలి.
- ఇంగ్లీష్‌లో పార్ట్స్ ఆఫ్ స్పీచ్, ఆర్టికల్స్, డైరెక్ట్ & ఇన్‌డైరెక్ట్ స్పీచ్, డిగ్రీస్ ఆఫ్ కంపారిజన్, వొకాబులరీ.. మొదలైన అంశాలపై అవగాహన తో చదవాలి.
- మ్యాథమేటిక్స్& ఎన్విరాన్‌మెంటల్ స్టడీస్ కు పేపర్-1 లో ప్రాథమిక అంశాలపై ఒకటి నుండి అయిదో తరగతి స్థాయి వరకు, పేపర్-2లో మ్యాథ్స్, సైన్స్ ప్రశ్నల క్లిష్టత ఇంటర్ స్థాయిలో ఉంటుంది. ఎన్విరాన్‌మెంటల్ పేపర్‌లో సైన్స్‌తోపాటు సమకాలీన అంశాలపైనా ప్రశ్నలు ఉంటాయి.
- సైన్స్‌కు పేపర్-2 కోసం ఆరు నుండి పదో తరగతి వరకు పాఠ్య పుస్తకాలుచదవాలి.
- సోషల్ స్టడీస్ ఆరు నుండి పదో తరగతి వరకు పాఠ్య పుస్తకాలను చదవాలి. సివిక్స్‌కు సంబంధించి తాజా అంశాలు చదవాలి.
- మెథడాలజీ విభాగంలో ప్రధానంగా బోధనా పద్ధతులు, టీచర్ లెర్నింగ్ మెటీరియల్ (టీఎల్‌ఎం), బోధన ఉద్దేశాలు, విలువలు, లక్ష్యాలను చదవాలి. పేపర్-1,పేపర్-2లో సిలబస్ అంశాలు ఒక్కటే అయినా, వాటి క్లిష్టత స్థాయిలో తేడా ఉంటుంది. దీన్ని గుర్తించి ప్రిపరేషన్ చేయాలి.
- గత ప్రశ్నాపత్రాలను సాధించటం ద్వారా ఏఏ అంశాలలో ఎక్కువ ప్రశ్నలు వస్తున్నాయో తెలుస్తుంది. దీనికనుగుణంగా ప్రిపరేషన్ మలుచు కోవాలి.
- ప్రణాళికా బద్ధంగా కృషిచేస్తే విజయం మీదే..!

### ఇలా దరఖాస్తు చేసుకోండి....

- అర్హత గల అభ్యర్థులు మొదటగా అధికారిక వెబ్‌సైట్ https://aptet.apcfss.in లోకి వెళ్లాలి.
- Payment అనే ఆప్షన్ పై క్లిక్ చేసి మొదటగా చెల్లింపు ప్రక్రియను పూర్తి చేయాలి.
- పేమెంట్ ప్రక్రియ పూర్తి అయితే లాగిన్ ఐడీ క్రియేట్ అవుతుంది.
- ఈ లాగిన్ వివరాలతో మీ దరఖాస్తు ఫారమ్‌ను పూర్తి చేయవచ్చు.
- ఫొటో, సంతకంతో పాటు కావాల్సిన పత్రాలను అప్ లోడ్ చేయాలి.
- సబ్మిట్ బటన్ పై నొక్కి దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేయవచ్చు.
- ప్రింట్ లేదా డౌన్లోడ్ అనే ఆప్షన్ పై నొక్కి అప్లికేషన్ ఫారమ్‌ను పొందవచ్చు. హాల్ టికెట్లు సమయంలో అప్లికేషన్ నెంబర్ అవసరపడుతుంది.

### ఏపీ టెట్ 2025 ముఖ్య తేదీలు:

| | |
|---|---|
| ఏపీ టెట్ నోటిఫికేషన్ | 24-10-2025. |
| దరఖాస్తులు ప్రారంభం | 24-10-2025 |
| దరఖాస్తులకు తుది గడువు | 23-11-2025 |
| టెట్ మాక్ టెస్ట్ విడుదల తేదీ | 25-11-2025 |
| హాల్ టికెట్లు డౌన్‌లోడ్ తేదీ | 03-12-2025 |
| టెట్ ఆన్‌లైన్ పరీక్షల నిర్వహణ | 10-12-2025 నుంచి రెండు సెషన్స్‌లో |

- టెట్ ప్రాథమిక కీ 2-1-2026 న విడుదల చేస్తారు. ఈ కీపై అభ్యంతరాలను 9-1-2026 వరకు స్వీకరిస్తారు.
- టెట్ తుది కీని 13-1-2026 న రిలీజ్ చేస్తారు.
- 19-1-2026న టెట్ తుది ఫలితాలు విడుదల చేస్తారు.

# తైక్వాండో ద్వారా క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవచ్చు

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** తైక్వాండో ద్వారా ఆలోచనా విధానం, స్వీయ క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవచ్చని కరస్పాండెంట్ షేక్ ఫయాజ్ అహమ్మద్ అన్నారు. నగర శివారు ప్రాంతం ఎస్ఎన్‌ఎ నగర్ హైదరాబాద్ ఇం.మీ స్కూల్‌లో ఆదివారం 41వ కర్నూలు జిల్లా తైక్వాండో చాంపియన్ షిప్-2025పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలకు హైదరాబాద్ ఇం.మీ స్కూల్ షేక్ ఫయాజ్ అహమ్మద్, జిల్లా తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షులు డి ఎంబి లాల్ బాషా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తైక్వాండో ద్వారా విద్యార్థులకు శారీరకంగా, మానసికంగా దృఢత్వం ఉంటుందని అన్నారు. స్పోర్ట్స్ కోటాలో కూడా క్రీడాకారులకు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించే అవకాశం ఉందన్నారు. తైక్వాండో అనేది ఒక కొరియన్ యుద్ధ కళ, దక్షిణ కొరియా జాతీయ క్రీడగా చెప్పవచ్చు అని కొరియాలో అనేక అంతర్యుద్ధాలు, జీవిత కష్టాల కారణంగా ప్రజలు స్వీయ రక్షణ సాధనంగా దీనిని సృష్టించారన్నారు. తైక్వాండో ఇతర ఆసియా యుద్ధ కళలతో అనేక సారూప్యతలను పంచుకున్నప్పటికీ, ఇది అనేక కీలక అంశాలలో


పోటీలను ప్రారంభిస్తున్న జిల్లా తైక్వాండో అధ్యక్షులు, కరెస్పాండెంట్

వాటికి భిన్నంగా ఉంటుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా 40మిలియన్లకుపైగా అథ్లెట్లు డైనమిక్ ఫుల్ కాంటాక్ట్ పోటీ క్రీడలో శిక్షణ పొందుతున్నారన్నారు. ఈ నెల 15, 16వ తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా జరిగే పోటీల్లో పాల్గొనేందుకు అవకాశం ఉందని ఆయన తెలిపారు. కార్యక్రమానికి హాజరైన కోచ్‌లు, విద్యార్థులు, తల్లిదండ్రులు, పాత్రికేయులకు అభినందనలు తెలిపారు. అనంతరం విద్యార్థులకు పోటీలు జరిపారు. ఈ కార్యక్రమంలో జిల్లావ్యాప్తంగా కోచ్‌లు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# శ్రీ రాఘవేంద్రుడి సన్నిధిలో అనిమల్ వెల్ఫేర్ బోర్డు ఆఫ్ ఇండియా నోడల్ అధికారి


రాఘవేంద్ర స్వామి మఠంలో అనిమల్ వెల్ఫేర్ నోడల్ అధికారి

**మంత్రాలయం, మేజర్ న్యూస్ :** అశేష జనుల ఆరాధ్య దైవం శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనం అనిమల్ వెల్ఫేర్ బోర్డు ఆఫ్ ఇండియా నోడల్ అధికారి శ్రీకృష్ణ మిట్టల్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ అనిమల్ వెల్ఫేర్ బోర్డు మెంబర్ డాక్టర్ మహేష్ ఆగర్వాల్ మంత్రాలయానికి శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థం వచ్చారు. వీరికి శ్రీ మఠం సిబ్బంది, ఆలయ సంప్రదాయాల ప్రకారం ఘన స్వాగతం పలికారు. వీరు ముందుగా గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకున్నారు. శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ మఠం పీఠాధిపతి శ్రీ సుయతీంద్రతీర్థులు వీరికి శేషవస్త్రం కప్పి ఫలమంత్రాక్షింతలు ఇచ్చి ఆశీర్వాదించారు. ముందుగా వీరు మంత్రాలయంలో ఉన్న గోశాలను సందర్శించి నిర్వాహణలో సలహాలు, సూచనలు ఇచ్చినట్లు తెలిపారు. వీరి వెంట పశువైద్యాధికారి సంతోష్ కుమార్, వెటర్నరీ లైవ్ స్టాక్ అధికారి వరప్రసాద్, గోశాల సూపర్‌వైజర్ రాఘవేంద్ర, దేశాయ్, తదితరులు పాల్గొన్నారు.

# చెరువులకు నీళ్లు మళ్లించాలంటూ సీపీఎం పాదయాత్ర

**ఆస్పరి, మేజర్ న్యూస్ :** ఆస్పరి మండల సమగ్రాభివృద్ధి, వేదావతి హంద్రీనీవా నుండి చెరువులకు నీళ్లు మళ్లించాలని సీపీఎం పాదయాత్ర చేపట్టామని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నారాయణ, జిల్లా నాయకులు వీరశేఖర్‌లు పేర్కొన్నారు. ఆదివారం అంబేద్కర్ సర్కిల్, సబ్ కలెక్టర్ కార్యాలయం నుండి ప్రారంభమైన పాదయాత్రకు వారు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జిల్లాను సమగ్రాభివృద్ధి చేయాలని, ప్రాజెక్టులను నిర్మించాలని, వేదావతి ప్రాజెక్టుకు నిధులు కేటాయించి, పనులు పూర్తి చేయాలని, మండలాన్ని వేదావతి ప్రాజెక్టు పరిధిలోకి చేర్చాలని, రాష్ట్రంలో ఎక్కడ కూడ అభివృద్ధి చెందలేదని, ప్రత్యేక హోదా లేదు రాయలసీమ జిల్లాకు ప్రత్యేక ప్యాకేజీ లేదని, తదితర సమస్యలను పరిష్కరించాలని, సోమవారం జరిగే ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని వారు కోరారు. పార్టీ మండల కార్యదర్శి బాలకృష్ణ, పార్టీ మండల కమిటీ సభ్యులు మల్లేష్, రంగస్వామి, రామాంజనే యులు, మసాల రవి, పెద్ద వీరభద్రి రవి, పాదయాత్రకు మద్దతుగా సీపీఐ పార్టీ మండల కార్యదర్శి విరుపాక్షి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నాగేంద్రయ్య,సీపీఐనాయకులు కృష్ణమూర్తి, పార్టీ శాఖ కార్య దర్శులు నరేంద్ర, చిన్న వీరన్న, సభ్యులు చిన్న మల్లేష్, కాశన్న, వెంకటేష్, వీరేష్, హుసేని, రమేష్, కృష్ణ, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి తరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ శక్తులు వ్యతిరేకంగా పోరాడుదాం

**పాములపాడు, మేజర్ న్యూస్ :** కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41 వర్ధంతి సభ పాములపాడు మండలం వేంపేట గ్రామంలో నిర్వహించడం జరిగింది ఈ సభకు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ నంద్యాల జిల్లా కార్యదర్శి వై నరసింహులు అధ్యక్షత వహించారు అనంతరం జరిగిన సభలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కామ్రేడ్ చిట్టిపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వ్యవసాయని కార్పొరేటికరిస్తూ దేశ సంపదను ఖనిజ వనరులను కార్పోరేట్ల చేతులలోపెడుతూ,రెండోవైపు కార్మికులకు పని గంటలు పెంచుతూ పెట్టుబడిదారులకు కట్టు బానిసలను కావించే విధానాలకు వ్యతిరేకంగా పోరాడామేమన ముందున కర్తవ్యమని ఆయన అన్నారు అన్నారు.ప్రతిఘటన పోరాట నిర్మాత విప్లవోద్యమ అగ్ర నాయకులు కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41 వర్ధంతి సందర్భంగా వెంపెంటలో జరిగిన సభలోఅయన ఉపన్యాసించారు. కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి గారు వెలుగోడులో జన్మించి ఇంజనీరింగ్ విద్యను మధ్యలో వదిలేసి విప్లవోద్యమానికి అంకితం అయ్యారు.1952లో నందికొట్కూరు శాసనసభ్యులుగా రాయలసీమ కరువు కాటకాల పైన నీటి సమస్య పైన మద్రాస్ అసెంబ్లీలో 7:00 ఏడు గంటలు సుదీర్ఘ ఉపన్యాసం చేశారు. పేద ప్రజల భూముల కోసం వారి హక్కుల కోసం పోరాడి తంగడంచ,రాపుల చెరువు1000 ఎకరాలు పగిడ్యాల, లక్ష్మాపురం తదితర గ్రామాలకు పంపిణీ చేయడంలో ఆయన కీలకపాత్ర పోషించారు. భూమి భుక్తి విముక్తి కోసం సాయుధ పోరాటమే మార్గమని భావించి 1969 నవంబర్ 9 వ తేదీన గోదావరి లోయ పరివాహక ప్రాంతంలో సాయిద దళాలు నిర్మించారు. ఆ సిద్ధాంత వెలుగులో గోదావరి లోయ ఇరువైపులా ఐదు లక్షల ఎకరాలు అటవీ భూములను ఆదివాసులు పంపిణీ చేసుకోవడంలో ఆయన కీలక భూమిక వహించారు. కర్నూలు జిల్లా కార్యదర్శిగాను రాష్ట్ర కమిటీ సభ్యుడిగాను కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి గాను




అంచలంచలుగా ఎదిగి విప్లవోద్యమానికి నాయకత్వం వహించారు. భారత దేశంలో చీలికలు గురైన విప్లవోద్యమని ఐక్యం చేయడంలో మహత్తరమైన కృషిని కొనసాగించి దానిలో భాగంగా చర్చలకు ఈ బెంగాల్ వెళ్లి గుండెపోటుతో నవంబర్ 9 అమరులయ్యారు. భారత దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న తక్షణ సమస్యలను ప్రాతిపదిగ్గా ప్రజా ఉద్యమం తీవ్ర తరం చేయడమే కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి గారికి మనం అర్పించే నిజమైన నివాళిని కామ్రేడ్ చిట్టి పాట్టి వెంకటేశ్వర్లు విప్లవ జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు రాష్ట్ర సహాయ కార్యదర్శి కే అరుణ్ కుమార్ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ కర్నూలు జిల్లా కార్యదర్శి మల్లికార్జున ఐఎఫ్‌టియు నంద్యాల జిల్లా అధ్యక్షులు పి మజీద్ మియా ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి ఎం గోపాల్, పిడిఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు భాస్కర్ పిడిఎస్ యు నంద్యాల జిల్లా కార్యదర్శి రాంబాబు జిల్లా నాయకులు ఆది ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు ఆనంద్ పిడిఎస్యు నాయకులు మహేంద్ర హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు స్వాములు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కే గోవింద్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# బిల్లవరంలో పోలీసుల కార్డెన్ సెర్చ్

**- ప్రజలకు నేర చరిత్రపై అవగాహన**

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది మండలంలోని బొల్లవరం గ్రామంలో కార్డన్ సర్చ్‌ను పోలీసులు నిర్వహించారు. ఆదివారం ఉదయం నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఆదేశాల మేరకు మహానంది ఎస్సై రామ్మోహన్ రెడ్డి గ్రామంలో కార్డన్ సర్చ్‌ను నిర్వహించారు. అనుమానితుల ఇళ్లను సోదా చేశారు. అనంతరం ప్రజలకు నేరాలు చేస్తే కలిగే అనర్థాలపై వివరించారు. మైనర్‌లకు వాహనాలు ఇవ్వరాదని అలా ఇస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. గ్రామంలో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే 112కు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.


ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పిస్తున్న ఎస్సై రామ్మోహన్ రెడ్డి

# నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలి

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** రౌడీషీటర్లు నేరప్రవృత్తికి స్వస్తి పలకాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో రౌడీషీటర్లకు, నేర చరిత్ర గల వారికి, చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసు అధికారులు హెచ్చరించారు.

# హ్యూమన్‌రైట్స్ రాష్ట్ర సభ్యుడిగా దస్తగిరి నియామకం



సమావేశంలో మాట్లాడుతున్న దస్తగిరి

**బనగానపల్లెమేజర్,న్యూస్:** హ్యూమెన్ రైట్స్ రాష్ట్ర సభ్యుడిగా దస్తగిరి ఎన్నికైనట్లు తెలియజేశారు. బనగానపల్లె పట్టణంలో మాలమహానాడు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా దళితులు దళిత బహుజనుల కోసం వారి హక్కుల కోసం అనేక పోరాటాలు చేశానని తెలియజేశారు. 2020 నుండి 2022 వరకు ఉమ్మడి కర్నూలు జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ మెంబర్‌గా పని చేశానని తెలియజేశారు. తనను హ్యూమెన్‌రైట్స్‌గా ఎన్నుకున్నందుకు జాతీయ అద్యక్షులు రామచంద్రనాయుడుకు జాతీయ కమీషన్ సభ్యులు మంగరాజుకు ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు జె.ఎ.సి రాయలసీమ అద్యక్షులు మద్దిలేటి, నంద్యాల మాలమహానాడు జిల్లా అద్యక్షుడు బండి దేవాంతకుడు, కార్యదర్శి మారం నాగరాజు, జిల్లా కార్యదర్శి శివుడు పాల్గొన్నారు.

# పెండింగ్ సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలి

**గోనెగండ్ల,మేజర్ న్యూస్:** ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్టీయూ సంఘం రాష్ట్ర నాయకులు వెంకటేశ్వర్లు, బాబయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు పెండింగ్ డీఏలు, సరెండర్లోవ్వ డీఏ బాకాయిలు దాదాపు రూ. 20కోట్ల పెండింగ్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరారు.అనంతరం గోనెగండ్ల నూతన కార్యవర్గాన్ని ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల ఎస్టీయూ నూతన గౌరవ అధ్యక్షుడిగా గోపాల్ గౌడ్, అధ్యక్షుడిగా గురుసాగర్, ప్రధానకార్యదర్శిగా రమేష్ ఆర్థిక కార్యదర్శిగా వీరాంజినేయ గౌడ్, జిల్లా కౌన్సిలర్లుగా వెంకటేశ్వర్లు, భూషన్నైడ్, నరసింహులు, శివనాగిరెడ్డి, సీపీఎస్ కన్వీనర్గా సుధీర్కుమార్, ఉపాధ్యక్షుడిగా హరిబాబు, వెం కటేశ్వర్లు, కార్యదర్శిగా కృష్ణగౌడ్, మధు, ఆంజనేయలు,మరి కొందరిని కమిటి సభ్యులను ఎన్నుకున్నారు.



మాట్లాడుతున్న రాష్ట్ర నాయకుడు బాబయ్య

# బండిఆత్మకూరులో రక్తదాన శిబిరం విజయవంతం


రక్తదానం చేస్తున్న అటవీ శాఖ ఉద్యోగి కాశీం నాయక్

**బండిఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** యువకులు చురుకుగా రక్తదాన శిబిరాలు నిర్వహించడం ద్వారా అనేక ప్రాణాలను కాపాడటమే కాకుండా భావితరాలకు స్పూర్తిదాయకంగా నిలుస్తారని బండిఆత్మకూరు సబ్ ఇన్‌స్పెక్టర్ జగన్మోహన్ పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రమైన బండి ఆత్మకూరులో గ్రామ యువకుల ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్సై జగన్మోహన్ మాట్లాడుతూ రక్తదాన శిబిరాల ద్వారా రక్తాన్ని సేకరించడం వల్ల అత్యవసర పరిస్థితి ఏర్పడిన వారికి ప్రాణాలను కాపాడమే కాకుండా వారి కుటుంబాల్లో సంతోషాన్ని నిలబెట్టిన వారవుతారని భావితరాల యువతకు స్పూర్తిదాయకంగా నిలుస్తారని అన్నారు.ఈ రక్తదాన శిబిరంలో దాదాపు 86 మంది రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారిలో పోలీసులు, అటవీ శాఖ ఉద్యోగులు, వివిధ గ్రామాల యువకులు పాల్గొన్నారు. అనంతరం రక్తదాన శిబిరం వద్ద నిర్వాహకుల ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.ప్రభుత్వ వైద్యాధికారులు డా.భావనా రెడ్డి, డా.దినేష్, నంద్యాల బ్లడ్ బ్యాంకు నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
సోమవారం| 10 నవంబరు 2025

## ఆన్‌లైన్ ట్రేడింగ్ ఇన్‌వెస్ట్‌మెంట్ మోసాలపై జాగ్రత్త

**:- జిల్లా ఎస్పీ విక్రాంత్‌పాటిల్**



**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** ఆన్‌లైన్ ట్రేడింగ్ ఇన్‌వెస్ట్‌మెంట్ మోసాలపై జాగ్రత్తగా ఉండాలని జిల్లా ఎస్పీ విక్రాంత్‌పాటిల్ ఆదివారం ఓ ప్రకటనలో ప్రజలకు సూచించారు.ఆన్‌లైన్ ట్రేడింగ్ పేరు పెట్టి వచ్చే యాడ్స్, వాట్సప్, ఇన్‌స్ట్రాగ్రామ్, టెలిగ్రాం లింకులను నమ్మవద్దన్నారు. తక్కువలో ఎక్కువ లాభం వస్తుందని లింకులను నమ్మి మోసపోవదన్నారు. ఎపిక్ ఫైళ్లు ఇన్‌స్టాల్ చేయొద్దని ఆయన అన్నారు.

## కొత్తూరు సుబ్బరాయుని సన్నిధిలో ప్రముఖ సినీ డైరెక్టర్ సురేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు



సురేందర్ రెడ్డిని సత్కరిస్తున్న దృశ్యం

**పాణ్యం, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లా పాణ్యం మండలం ఎస్. కొత్తూరు గ్రామంలో వెలిసిన ప్రముఖ శైవక్షేత్రం శ్రీ సుబ్రమణ్యేశ్వర స్వామి సన్నిధిలో ప్రముఖ సినీ దర్శకుడు సురేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరు తెలుగులో అతనొక్కడే, అశోక్, అతిథి, కిక్, ఊసరవిల్లి, రేసుగుర్రం, ధృవ, తదితర చిత్రాలకు దర్శకత్వం వహించారు. ఆలయ ఈఓ రామకృష్ణ, ప్రధాన అర్చకులు కంపమల్ల సురేష్ శర్మ, నారాయణ స్వామిలు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ సుబ్రమణ్యేశ్వర స్వామి, నాగలింగేశ్వర స్వామి వారికి అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆశీర్వాద మండపంలో సురేందర్ రెడ్డికి స్వామి వారి కంకణదారణ, పూలమాలలు, శాలువాలతో సత్కరించి ఆశీర్వదించి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమాన్ని జయప్రదం చేయండి



గోడపత్రికలు విడుదల చేస్తున్న దృశ్యం

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** మెడికల్ కళాశాల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ఈ నెల 12న చేపట్టనున్న ప్రజా ఉద్యమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ ఇసాక్ బాషా పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం స్థానిక మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, వైసీపీ నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దుర్మార్గపు ఆలోచనలతో మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ విధానంలో నిర్వహించేందుకు తీసుకున్న నిర్ణయాన్ని వైసీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో వైసీపీ ప్రభుత్వం నాటి సిఎం జగన్మోహన్ రెడ్డి పేద, మధ్య తరగతి విద్యార్థులకు వైద్య విద్యను చేరువ చేసేందుకు, ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు 17 మెడికల్ కళాశాలల ఏర్పాటుకు నేషనల్ మెడికల్ కౌన్సిల్ అనుమతులను తీసుకొచ్చి తొలిదశలో 5 కళాశాలలను ప్రారంభించారని అన్నారు. నేటి ముఖ్యమంత్రి కళాశాలలను ప్రైవేటీకరణ చేసేందుకు చేస్తున్న కుట్రలను ఖండిస్తున్నామని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ నెల 12న ప్రజా ఉద్యమ ర్యాలీని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాల సేకరణ చేపడుతున్నామని అన్నారు. సంతకాల సేకరణ ఉద్దేశాలను రాష్ట్రపతికి తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్, రాష్ట్ర మహిళా విభాగం జాయింట్ సెక్రటరీ శశికళా రెడ్డి, వైసీపీ గోస్పాడు మండల అధ్యక్షుడు బిపి రాజశేఖర్ రెడ్డి, నంద్యాల మండల ఎంపీపీ శెట్టి ప్రభాకర్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ విద్యార్థి ఆత్మహత్య

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :**



మృతిచెందిన భరత్ కుమార్ (ఫైల్ ఫోటో)

నగరంలోని కెవి సుబ్బారెడ్డి కాలేజీలో ఇంజనీరింగ్ మూడో సంవత్సరం చదువుతున్న భరత్ కుమార్(20) ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన 4వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు విఠల్ నగర్‌కు చెందిన కుమ్మరి శ్రీరాములు, మాధవిల కుమారుడు భరత్ కుమార్ కెవి సుబ్బారెడ్డి కాలేజీలో ఇంజనీరింగ్ విభాగంలో కంప్యూటర్ సైన్స్ చదువుతున్నాడు. అయితే విద్యార్థి పరీక్షల ఒత్తిడి తట్టుకోలేక ఇంట్లో ఉన్న ఫ్యాన్‌కు ఎవ్వరు లేని సమయంలో చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి అప్పటికే చనిపోయినట్లు తెలిపారు. తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదుమేరకు 4వ పట్టణ పోలీసులు అనుమానస్పద మృతి కింద కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# నమ్మించి..చివరికి ఐపి పెట్టి..!

**-పోలీసుల అదుపులో" చిట్టి వ్యాపారి "**
**-నమ్మబలికి నట్టేట ముంచాడంటున్న బాధితులు..**
**-లోతుగా విచారిస్తున్నాం ప్యాపిలి ఎస్. ఐ. బి.మధుసూదన్.**
**-బాధితులు మరింత పెరిగే అవకాశం ఉంది.**

**ప్యాపిలి మేజర్ న్యూస్ :**విలాసవంతమైన జీవితానికి అలవాటు పడి చిట్టీల వ్యాపారంతో నమ్మిన వారిని నట్టేట ముంచి చివరికి ఐపి పెట్టిఉడాయించిన ప్యాపిలిపట్టణానికి చెందిన షేక్‌సుభాన్ ప్రస్తుతం పోలీసులఅదుపులో ఉన్నాడు. ఈ ప్రబుద్ధుడు చిరు వ్యాపారులను ఎవరిని వదలలేదు. పూలు,పండ్లు, సీతాఫలాలు, గాజులు, గడ్డాలు చేసే నాయి బ్రాహ్మణులు, డ్రైవర్లు, చివరికి హోటల్ వ్యాపారం చేస్తు న్న వికలాంగుని సైతం వదల్లేదు. ఎంతో నమ్మకంతో చిట్టీలు కడితే గొంతులు కోశాడనిబాధితులుఆక్రోసాన్ని వెళ్ళగొక్కుతున్నారు. చిట్టి డబ్బులు అడుగుతే నా దగ్గర లేవు మీ ఇష్టం వచ్చింది చేసుకోండని అంటున్నాడని బాధితులు వాపోయారు. నమ్మకద్రోహి శుభాన్‌కు కలచట్లలో రెండున్నర ఎకరా పొలం ఉందని ఆ పొలాన్ని తనకు అనుకూలమైన వారి పేరిట రిజిస్టర్ చేశాడని బాధితులు ఆరోపించారు. అదేవిధంగా ప్యాపీలిలో 10 సెంట్లు స్థలంలో తమ్ముని పేరిట వాటర్ ప్లాంట్ ఉందని, కర్నూల్ లో ని చెల్లెలి కోసం రు 70 లక్షలతో మోసం చేసిన చిట్టి పైసల్‌తో ఇల్లు కట్టించాడని, పత్తికొండలో ప్లాటు, 30 తులాల బంగారు, కర్ణాటక రాష్ట్రం చిక్బల్లాపూర్‌లో ఆస్తులు ఉన్నట్లు బాధితులు అంటున్నారు. పైసా పైసా కూడబెట్టి చిట్టీలు కడితే నట్టేట ముంచాడని పోలీ సులు న్యాయం చేయకపోతే తమకు ఆత్మహత్యలే శరన్యమని బాధితులు కన్నీటి పర్వంతమయ్యారు.



ఎస్సై బి. మధుసూదన్

**లోతుగా విచారిస్తున్నాం: బాధితులు మరింత పెరిగే అవకాశం ఉంది.. ప్యాపిలి ఎస్ఐ మధుసూదన్ :** చిట్టీల పేరుతో మోసం చేసి పరారైన షేక్ శుభాన్ను కర్నూలులో ఓ ఇంట్లో ఉండగా నిఘా పెట్టి పట్టుకున్నట్లు, బాధితుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ప్యాపిలి ఎస్.ఐ. బి. మధుసూదన్ సూర్య ప్రతినిధి ఆదివారం తన కార్యాలయంలో అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చారు.17.05. 2025 తేదీన కలచట్ల నరేంద్ర, ఖాజా హుస్సేన్, ప్రభాకర్ రెడ్డి, వెంకటేష్, అంజమ్మ, నాగరాజు, మలిగ సాహెబ్ అనే ఏడుగురు వ్యక్తులు షేక్ సుభాన్ చిట్టీల పేరుతో రు 35 లక్షలు మోసం చేశాడని బాధితులు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టామని ఎస్ఐ తెలిపారు. నిందితుడు కోసం హైదరాబాద్, బెంగళూరు, కర్నూలు నగరాల్లో గాలింపు చేయగా చివరకు కర్నూల్లో పట్టుబడినట్లు తెలిపారు. పోలీసులు నిందితున్ని పట్టుకున్నారు అన్న సమా చారం తెలియడంతో మరో ఏడుగురు తాము కూడా నష్టపోయామని న్యాయం చేయాలంటూ వచ్చారని, బాధితుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఎస్సై తెలిపారు. మంచి చెడు తెలుసుకోకుండా చిట్టీలు కట్టడం, వడ్డీలకు ఆశపడి రుణాలు తీసుకోవడం వంటివి చేసి మోసపోవద్దని ఆయన హితవు పలికారు.

## ఆర్యవైశ్యులకు ఏ సమస్యలు వచ్చినా అండగా ఉంటాం

**– ఆర్యవైశ్యులు ఎన్నికల్లో మా కుటుంబాన్ని ఆదరించారు**
**– ఆర్యవైశ్యుల కార్తీక మాస వనమహోత్సవం**

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని శ్రీప్రథమనందీశ్వర ఆలయ ఆవరణంలో ఆదివారం బాలాజీ కాంప్లెక్స్ ఆర్యవైశ్యుల సేవా సమితి ఆధ్వర్యంలో కార్తీక వనభోజనాల మహోత్సవంను నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బింగుమళ్ళ శ్యామ్ సుందర్‌గుప్త, కౌన్సిలర్ ఖండే శ్యామ్‌సుందర్‌లాల్, ఇల్లూరి లక్ష్మయ్య, భీమిశెట్టి మనోజ్‌కుమార్‌లు తెలిపారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొని మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గంలో ఉన్న ఆర్యవైశ్యులు అందరూ ఎన్నికల్లో మా కుటుంబాన్ని ఆశీర్వదించారన్నారు. ఆర్యవైశ్యులకు ఏ సమస్య వచ్చినా మా తండ్రి మంత్రి ఎన్ఎండి ఫరూక్, నేను ఏ సమస్య వచ్చినా అండగా ఉంటామని తెలిపారు. మా కుటుంబం రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుంచి ఆర్యవైశ్యుల ఇళ్ళ మధ్యనే మా ఇల్లు ఉందని గుర్తు చేశారు. స్నేహితులు, బంధువులు ప్రతి ఒక్కరు పద్మావతినగర్ కాని ఇతర ప్రదేశాల్లో మంచి ఇల్లు కట్టుకో అని సలహా ఇచ్చినా ఆర్యవైశ్యుల ఇళ్ళ వద్ద ఉండే గొప్పతనం మా తెలుసు అన్నారు. సమాజంలో అయ్యా అని గౌరవంగా పిలచేది ఒక్క ఆర్యవైశ్యులకే దక్కుతుందన్నారు. నంద్యాలలో ఉన్న పెద్ద పెద్ద ఆర్యవైశ్యులు అందరూ అన్నదమ్ముల వలె ఉంటామన్నారు. గత




శ్రీశైలం బోర్డు మెంబర్ మేడా మురళీధర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

ఎన్నికల్లో ఆర్యవైశ్యులు తెలుగుదేశం పార్టీకి 99శాతం ఓట్లు వేసి గెలిపించారన్నారు. కార్తీక మాసంలో ఆర్యవైశ్యులు కుటుంబ సభ్యులతో కలిసిరావడం సంతోషంగా ఉందన్నారు. కౌన్సిలర్ ఖండే శ్యాంసుందర్‌లాల్, బింగుమళ్ళ శ్యామ్‌సుందర్‌లు మాట్లాడుతూ ఆర్యవైశ్యులు అందరూ ఒక్కతాటిపై నిలబడి మన సత్తా చాటుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో మనోజ్‌కుమార్, నంద్యాల నాగేంద్ర, మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, కశెట్టి చంద్రశేఖర్, విజయ్‌కుమార్, సుబ్బరామయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎన్ఎండి ఫిరోజ్, శ్రీశైలం ట్రస్టు బోర్డు మెంబర్ మేడా మురళీధర్‌ను ఘనంగా సన్మానించారు. అనంతరం వనభోజనాలను ఏర్పాటు చేశారు.

## విశ్వయాగంలో..రాములోరి కళ్యాణం

**★సూర్య, సరస్వతీ, చండీ యాగాలు**
**★వేదం .. జపం .. శివకేశవ నామాలతో పురవీధులు పులకింత**

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** శ్రీకృష్ణా కాలచక్రం 87వ విశ్వయాగంలో బాగంగా 10వ రోజు ఆదివారం ఉదయం నుండి సూర్య, సరస్వతి, చండీ యాగాలను అశేష భక్తులతో ఘనంగా చేపట్టారు. శ్రీ కృష్ణజ్యోతి స్వరూపానందస్వామి చేతుల మీదుగా జరుగుతున్న విశ్వయాగంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని యాగాలను చేపట్టారు . ప్రత్యేక యాగ శాలలో ఎమ్మిగనూరు శాసనసభ్యులు బివి జయనాగేశ్వరరెడ్డి వేదం, జపం శివకేవవ నామాలతో యాగంలో పాల్గొన్నారు. పదిరోజులుగా వేదపండితమంత్రోచ్చారణలతో వేద భూమిగా చేనేతపురి పులకించి పోతుంది. నిత్యం సకల దేవతా మూర్తుల కళ్యాణ ఉత్సవాలు అంగరంగా వైబవంగా చేపడుతున్నారు సాయంత్రం వేళ జరిగే కళ్యాణ ఉత్సవాలను భక్తులు తిలకించి పునీతులు అవుతున్నారు. ఆదివారం శ్రీ రాములోరి కళ్యాణం మహాద్భుతంగా చేపట్టారు. రామనామంతో వీవర్స్‌కాలనీ మైదానం పావనం చెందింది.



రాముల వారి కళ్యాణం దృష్యం ,



ఆశేషంగా పాల్గొన్న భక్తులు

రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో

## వన భోజనం

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** నగరంలోని జిఆర్‌సి కన్వెన్షన్‌లో రెడ్ల సంక్షేమ సంఘం వారి ఆద్వర్యంలో కార్తీకమాస వనభోజనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి హాజరయ్యారు. అలాగే వైసిపి జిల్లా అధ్యక్షులు ఎస్‌వి మోహన్ రెడ్డి, వైసిపి రాష్ట్ర మహిళా విభాగ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్‌వి విజయ మనోహరి, యువ నాయకుడు ఎస్‌వి జనక్ దత్తా రెడ్డిలు పాల్గొన్నారు.

**బెస్త కార్తీకమాస వన భోజనం :**

నగరంలోని బెస్త కమ్యూనిటీ హాల్‌లో జరిగిన కార్తీకమాస వన భోజన మహోత్సవానికి ముఖ్యఅతిథులుగా వైసిపి జిల్లా అధ్యక్షులు ఎస్‌వి మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బెస్త సంక్షేమ సంఘం నాయకులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.